# తరంగాలు

## రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

మంగళవారం

12 నవంబర్2024

సంపుటి : 02

సంచిక : 148

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## సుప్రీం చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా ప్రమాణం

- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్ తదితరులు

న్యూఢిల్లీ,

భారతదేశ 51వ ప్రధాన న్యాయమూర్తిగాజస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో జస్టిస్ సంజీవ్ ఖన్నాతో.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రమాణ స్వీకారం చేయించారు.. సీజేఐగా జస్టిస్ డి.వై.చంద్రచూడ్ పదవీకాలం ముగిసింది. దీంతో జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తర్వాత దేశ అత్యున్నత -మిగతా 2 లో




## కాంగ్రెస్ అంటేనే నైకిసాన్!

- పెట్టుబడి సాయం ఎగ్గొట్టిన సీఎం రేవంత్
- ఏడాది పాలనలో రిటర్న్ గిఫ్ట్ ఇదేనా
- వానాకాలంలో రైతుబంధు ఎగ్గొట్టారు
- అడ్డగోలు నిర్ణయాలతో రైతులను ఆగం చేశారు
- ఇంతకంటే దిక్కుమాలిన పాలన ఉంటుందా
- సీఎం రేవంత్ పాలనలో గోస తప్ప భరోసా లేదు
- ట్విట్టర్ లో ఏకిపారేసిన బిఆర్ఎస్ నేత కేటీఆర్

(తరంగాలు) హైదరాబాద్,

ఎన్నికల్లో గెలవాలనే ఉద్దేశంతో చేతకాని హామీలు ఇచ్చారని, కానీ ఇప్పుడు అవి అమలు చేయాలంటే సీఎం రేవంత్‌కు తలపానం తొకకు వస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు. చేతకానప్పుడు అసలు హామీలు ఎందుకివ్వాలని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి సాయం ఎగ్గొట్టడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. చేతకాని హామీలు ఇవ్వడమెందుకు, అధికారంలోకి వచ్చాక చేతులెత్తేయడం ఎందుకని ప్రశ్నించారు. అడ్డగోలు నిర్ణయాలతో అన్నదాతను ఆగం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంతోషంగా సాగిన వ్యవసాయాన్ని సంక్షోభంగా మార్చారని విమర్శించారు. నిన్న వానాకాలం -మిగతా 2 లో




## తెలంగాణలో 13మంది ఐఎఎస్‌ల బదిలీ

- జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబరితి
- బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా ఇ.శ్రీధర్
- పర్యాటక శాఖకు స్మితా సబర్వాల్

హైదరాబాద్,

తెలంగాణలో 13 మంది ఐఏఎస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబరితిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా ఇ.శ్రీధర్‌ను నియమిస్తూనే....దేవాదాయ శాఖ కమిషనర్‌గా ఇ. శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. పర్యాటకం, సాంస్కృతిక, యువజన సర్వీసులు కార్యదర్శిగా స్మిత సబర్వాల్‌ను -మిగతా 2 లో




## తెలంగాణ ఏమి కోల్పోలేదు

- పది నెలల్లో 50వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ
- బాధ్యతలు చేపట్టిన చోటు లేని నియామక పత్రాలు
- నిరుద్యోగుల కండ్లలో ఆనందం చూశాం
- చదువుకుంటేనే గుర్తింపు వస్తుందని చెప్పండి
- ఓ నలుగురి ఉద్యోగాలు మాత్రమే పోయాయి
- కెసిఆర్ వ్యాఖ్యలపై సిఎం రేవంత్ సెటైర్లు
- ఏఎంవీఐలకు నియామక పత్రాల అందజేత

హైదరాబాద్,

గత ప్రభుత్వ పెద్దలు నిరుద్యోగుల గురించి ఎప్పుడూ ఆలోచించ లేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ ఏమీ కలోపోలేదని, ఓ కుటుంబంలో -మిగతా 2 లో



## తిరుమలలో నేడు కైశిక ద్వాదశి

### తిరుమాడ వీధుల్లో ఉగ్రశ్రీనివాసుడు ఊరేగింపు

తిరుమల,

అనంతశయనుడు శ్రీ మహావిష్ణువును కైశిక ద్వాదశి పర్వదినాన మేలుకొల్పుతారు. ఆషాఢ శుద్ధ ఏకాదశిన తిరువేంకటనాథుడు నిద్రకు ఉపక్రమిస్తాడు. కార్తీక మాసం శుక్ల పక్షమి ద్వాదశిని కైశిక లేక ద్వాదశిగా వ్యవహరిస్తారు. ఈ రోజున స్వామి వారిని మేలుకొల్పుతారు. తిరుమలలోని పంచబేరాల్లో ఒకరైన స్నపన బేరం ఉగ్రశ్రీనివాసుడు ఈ ఒక్కరోజే తిరుమాడవీధుల్లో భూదేవి, శ్రీదేవి సమేతంగా విహరిస్తారు. ఇందుకోసం తిరుమలలో ఏర్పాట్లు చేశారు. మంగళవారం ఈ కార్యక్రమం జరుగనుంది. సూర్యోదయాని కన్నా ముందే ఈ కార్యక్రమం జరుగుతుంది. 14వ శతాబ్దంలో ఉగ్రశ్రీనివాసుడి ఊరేగింపు సమయంలో సూర్యకిరణాలు విగ్రహం మీద పడగానే పెద్ద అగ్ని ప్రమాదం సంభవించింది. అందుకనే ఉగ్ర శ్రీనివాసుడిని -మిగతా 2 లో



## కొనుగోళ్లలో కాంగ్రెస్ తీరు రైతులకు శాపం

- పంటలు బాగా పండిన అమ్ముకోలేని స్థితి
- అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా : హరీశ్‌రావు

(తరంగాలు)హైదరాబాద్,

రాష్ట్రంలో పంటలను మద్దతు ధరలకు అమ్ముకోలేని స్థితి నెలకొందని, కాంగ్రెస్ ప్రభుత్వం తీరుతో రైతులకు శాపంగా మారిందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్ వేదికగా మండిపడ్డారు. అకాల వర్షాలతో దిగుబడి తగ్గి ఇప్పటికే నష్టపోయిన పత్తి -మిగతా 2 లో



## చిన్న పత్రికల ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టాలి

- ఎన్.యు.జె.జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌని
- తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ కామారెడ్డి జిల్లా కమిటీ ఎన్నిక
- జిల్లా అధ్యక్షుడిగా సీనియర్ పాత్రికేయుడు బోకల వేణు,ప్రధాన కార్యదర్శిగా రావుల పల్లి మధు
- జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా కాంబ్లే బాలాజీ
- తెలంగాణ మీడియా పాలసీ ప్రకటించాలి
- తెలంగాణ ప్రెస్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- జర్నలిస్టుల సంక్షేమ పథకాలు ప్రభుత్వమే ప్రత్యక్షంగా ఇవ్వాలి

కామారెడ్డి,నవంబర్11(తరంగాలు)

రాష్ట్ర ఆరావిర్భావం కోసం అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర పోషించిన చిన్న పత్రికలు ( స్థానిక పత్రికల ) సమస్యల పై ప్రభుత్వం వెంటనే స్పందించి గత ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న -మిగతా 3 లో

## 2,94,427.25 కోట్లతో ఎపి బడ్జెట్

- రెవెన్యూ వ్యయం అంచనా 2,35,916.99 కోట్లు
- రెవెన్యూ లోటు 34,743.38 కోట్లుగా అంచనా
- ద్రవ్యలోటు 68,742.65 కోట్ల రూపాయలు
- వ్యవసాయం, విద్య, సంక్షేమ రంగాలకు పెద్దపీట
- పాఠశాల విద్యకు రూ.29,909 కోట్లు
- వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.11,855 కోట్లు
- ఎస్సీ సంక్షేమం కోసం రూ.18,497 కోట్లు
- ఎస్టీ సంక్షేమం - రూ.7,557 కోట్లు కేటాయింపు
- గత ప్రభుత్వ విధానాలతో కుదేలయిన ఆర్థికరంగం
- తొలిసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్






(తరంగాలు) అమరావతి,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2,94,427.25కోట్లతో 2024-25 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను సభలో ప్రవేశ పెట్టింది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తన తొలి బడ్జెట్‌ను ప్రజల ముందుకు తీసుకొచ్చారు. ఆర్థిక ప్రగతి, సంక్షేమాన్ని సమానంగా ప్రజలకు అందించేందుకు ఈ ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు పేర్కొన్నారు. ఇందులో రెవెన్యూ వ్యయం అంచనా 2,35,916.99 కోట్ల -మిగతా 2 లో

# తెలంగాణ ఏమి కోల్పోలేదు

(మొదటి తరువాయి)

నలుగురు ఉద్యోగాలు కోల్పోయారని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ఖైరతాబాద్‌లో ఏఎంవీఐలకు నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు గతంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమ బాట పట్టారని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమ పోరాట నేపథ్యమే ఉద్యోగాలని అన్నారు. సొంత రాష్ట్రంలో జాబ్ నోటిఫికేషన్లు వస్తాయని వారు ఆశించారన్నారు. కానీ గత పదేళ్లలో నిరుద్యోగులను దగా చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 50 వేల ఉద్యోగ నియామకపత్రాలు అందించామన్నారు. నియామకాల ప్రక్రియ త్వరగా చేపట్టేలా పర్యవేక్షించామని వివరించారు. నిరుద్యోగుల కు నియామక పత్రాలు అందించడం నాకు సంతృప్తిని ఇస్తుందని అంటూ.. గత పాలకులు వాళ్ల ఉద్యోగాల గురించి మాత్రమే ఆలోచించారని మండిపడ్డారు. వారే తెలంగాణ ఎంతోకోల్పోయిందని అంటున్నారని మండిపడ్డారు. కొందరు డ్రగ్స్ తీసుకుంటూ దొరికినా మమ్మల్ని పట్టుకోవద్దని దబాయిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సింది పోయి ఇలాంటి దగుల్బాజీ పనులు చేస్తే ఎలా అన్నారు. ఫామ్‌హౌస్‌లో కొందరు మద్యం తాగి దీపావళి చేసుకుంటున్నారు. 10 నెలల్లో ఏం కోల్పోయిందో ప్రజలు తెలుసుకున్నారని ఒక పెద్దాయన అంటున్నారు. తెలంగాణ ఏం కోల్పోలేదు.. పెద్దాయన ఇంట్లో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారు. చిచ్చుబుడ్లకు బదులు సారా బుడ్లతో కొందరు దీపావళి చేసుకున్నారు. గత ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్ ఒక్కటైనా కట్టిందా? అలాంటి స్కూల్ నిర్మించలేదు కానీ.. ఆయన మాత్రం 10 ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టుకున్నారు. 2011లో రాష్ట్రంలో చివరిసారిగా గ్రూప్-1 పరీక్ష నిర్వహించారు. సుమారు 13 ఏళ్ల పాటు నిర్వహించలేదు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా పట్టుబట్టి గ్రూప్-1 పరీక్షలు నిర్వహించాను. త్వరలో నియామక పత్రాలు అందజేస్తాను. అసెంబ్లీకి వచ్చి సమస్యలపై చర్చించడం ప్రతిపక్ష నేత బాధ్యత. ఆయన అసెంబ్లీకి రావాలని మేం అడుక్కోవాల్సిన పరిస్థితి ఉందని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. అలాంటి వ్యక్తి ఇవాళ బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏం కోల్పోయిందో ప్రజలు గుర్తించాని అన్నారు. ఇకపోతే..నెలకొక సారి అయినా ఉన్నత ఉద్యోగంలో ఉన్నవాళ్లు స్వంత ఊర్లకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వెనుకబడ్డ వారి సమస్యలు అడిగి తెలుసుకోండని.. స్ఫూర్తి కలిగించండన్నారు. 'లీడర్ అంటే లీడ్ చేసే వాడు. కానీ గృహ ప్రవేశాలు అంటూ దావత్ లు చేసుకుంటున్నామని బయటకు చెప్తున్నారు. పోలీస్, రవాణా శాఖ వాళ్ళకి సూచిస్తున్న..నిన్న ఒక పెద్దయన చాలాకాలం తర్వాత బయటకి వచ్చి, జనం నష్ట పోయారు అంటాడు. నష్ట పోయింది మీ 4 నలుగురుకి ఉద్యోగం పోయింది అది మాత్రమే నష్టం. కోట్ల మంది మహిళలు మహాలక్ష్మి పథకం వినియోగించుకుని మహిళలు బస్సులు ఎక్కుతున్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం 10 లక్షలు వినియోగించుకుంటూ వైద్యం చేసుకుంటున్నారు.' అని సీఎం వ్యాఖ్యానించారు. 500 రూపాయలకు గ్యాస్ అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్తగా ఎంపికైన ఏఎమ్‌వీఐలు సామాజిక బాధ్యత తీసుకుని స్థానిక పాఠశాలల్లో విద్యార్థుల వద్దకు వెళ్లి చదువుకుంటే కలిగే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. 500 రూపాయలకు గ్యాస్ అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్తగా ఎంపికైన ఏఎమ్‌వీఐలు సామాజిక బాధ్యత తీసుకుని స్థానిక పాఠశాలల్లో విద్యార్థుల వద్దకు వెళ్లి చదువుకుంటే కలిగే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. పక్క రాష్ట్రాల నుంచి ఇతర ప్రాంతాల నుంచి గంజాయి రవాణాను అడ్డుకోవడం లో రవాణా శాఖ కీలక పాత్ర పోషిస్తుంది. గ్రూప్ 1 పరీక్షలను 12 ఏళ్లుగా నిర్వహించలేదు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత 563 మందికి నోటిఫికేషన్ ఇచ్చాం అన్నారు.బడి దొంగలను చూశాం.. కానీ అసెంబ్లీకి రాని వారిని చూడలేదు. రెండవ సారి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండవ విడత జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తాం.' అని సీఎం తెలిపారు. పక్క రాష్ట్రాల నుంచి ఇతర ప్రాంతాల నుంచి గంజాయి రవాణా ను అడ్డుకోవడంలో రవాణా శాఖ కీలక పాత్ర పోషిస్తుంది.

# 2,94,427.25 కోట్లతో ఎపి బడ్జెట్

(మొదటి తరువాయి)

రూపాయలు. మూలధన వ్యయం అంచనా 32,712.84 కోట్ల రూపాయలు. రెవెన్యూ లోటు 34,743.38 కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. ద్రవ్య లోటు 68,742.65 కోట్ల రూపాయలుగా ప్రతిపాదించారు. రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (జి.ఎస్.డి.పి.) లో రెవెన్యూ లోటు 4.19 శాతంగానూ ద్రవ్యలోటు 2.12 శాతంగానూ ఉండవచు అంచనా కట్టారు. పాఠశాల విద్య - రూ.29,909 కోట్లు, వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.11,855 కోట్లు, ఎస్సీ సంక్షేమం కోసం రూ.18,497 కోట్లు, ఎస్టీ సంక్షేమం - రూ.7,557 కోట్లు కేయించడం ద్వారా ఆయా రంగాలకు పెద్దపీట వేశారు. సవరించిన అంచనాల ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ వ్యయం 2,12,450 కోట్ల రూపాయలు అయితే మూలధన వ్యయం 23,330 కోట్ల రూపాయలుగా ఉందని పేర్కొన్నారు. . 2023-24 ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ లోటు దాదాపు 38,682 కోట్ల రూపాయలు కాగా, ద్రవ్యలోటు దాదాపు 62,720 కోట్ల రూపాయలుగా పేర్కొన్నారు. ఇవి రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (జి.ఎస్.డి.పి.) లో వరుసగా 2.65 శాతంగానూ, 4.30 శాతంగానూ ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ అకౌంటెంట్ జనరల్ చెప్పిన లెక్కల ప్రకారం 2022-23 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ లోటు 43,488 కోట్లు ఉంటే.. ద్రవ్యలోటు 52,509 కోట్ల రూపాయలుగా పేర్కొన్నారు. రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు వరుసగా 3.3 శాతంగానూ, 3.98 శాతంగానూ తెలిపారు. గత మేలో ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఓటాన్ అకౌంట్‌తో నడిపిస్తూ వచ్చారు. తాజాగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో వివిధ కీలక రంగాలకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలో కృషి చేస్తామని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా 'తల్లికి వందనం' పథకానికి నిధులు కేటాయిస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాపాఠశాలల్లో చదివే 1-12వ తరగతి విద్యార్థుల తల్లులకు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ విద్యకు దూరం కాకూడదనేది తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. త్వరలో నే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. శాఖల వారీగా కేటాయింపులు ఇలా ఉన్నాయి. పాఠశాల విద్య - రూ.29,909 కోట్లు,వ్యవసాయం, అనుబంధ రంగాలు -రూ.11,855 కోట్లు, ఎస్సీ సంక్షేమం - రూ.18,497 కోట్లు, ఎస్టీ సంక్షేమం - రూ.7,557 కోట్లు, బీసీ సంక్షేమం - రూ.39,007కోట్లు, మైనార్టీల సంక్షేమం - రూ.4,376 కోట్లు, మహిళా శిశు సంక్షేమం - రూ.4,285 కోట్లు, మానవ వనరుల అభివృద్ధి - రూ.1,215 కోట్లు, ఉన్నత విద్య - రూ.2,326 కోట్లు ఆరోగ్య రంగం - రూ.18,421 కోట్లు,పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధికి - రూ.16,739 కోట్లు, పట్టణాభివృద్ధి - రూ.11490 కోట్లు, గృహ నిర్మాణం - రూ.4,012 కోట్లు, జలవనరులు - రూ.16,705 కోట్లు,పరిశ్రమలు, వాణిజ్యం - రూ.3,127 కోట్లు,ఇంధన రంగం - రూ.8,207 కోట్లు, రవాణా, రోడ్లు, భవనాలు - రూ.9,554 కోట్లు, యువజన, పర్యాటక, సాంస్కృతికం - రూ.322 కోట్లు, పోలీస్ శాఖ - రూ.8,495 కోట్లు. పర్యావరణ, అటవీ, శాస్త్ర, సాంకేతిక శాఖ - రూ.687 కోట్లు, పోలీసు శాఖ- రూ. 8,495 కోట్లు కేటాయించారు. ఇకపోతే లోపభూయిష్టమైన ఎక్సైజ్, ఇసుక విధానాలతో ఆదాయానికి గండిపడిందని ఆర్థికమంత్రి వివరించారు. ప్రభుత్వ పన్నులు దారి మళ్ళించి 25 ఏళ్ల భవిష్యత్తు ఆదాయం తగ్గించడం, పరిమితికి మించి రుణాలను అధిక వడ్డీ రేట్లకు తీసుకోవడం,రేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు ఉల్లంఘించి రుణాలు తీసుకోవడం, కేంద్ర ప్రాయోజిత పథకాల నిధుల మళ్ళింపు వంటివన్నీ ఆర్థికరంగాన్ని కుదేలు చేశాయని అన్నారు. పిల్లల పౌష్టిక ఆహారం కోసం చిక్కి, వైద్య సామాగ్రి వంటి ముఖ్యమైన పథకాలకు చెల్లింపుల నిలుపుదల చేశారని మండిపడ్డారు. స్థానిక సంస్థల నిధుల మళ్ళింపు, ఉద్యోగులకు పేరుకుపోయిన బకాయిలు, వివిధ పనులకు చెందిన బిల్లుల బకాయిలు, ప్రాజెక్టుల నిధులు స్తంభింపజేయడంతో నీటిపారుదల రంగం కుదేలు కావడం,ఇంధన రంగ విధ్వంసం, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ ఏర్పాటుతో కార్పొరేషన్ల నిధుల మళ్ళింపు వంటివన్నీ దెబ్బతీసాయని అన్నారు.

## టీటీడీ బోర్డు డైరెక్టర్ నర్సిరెడ్డిని కలిసిన తెలుగు యువత నాయకులు అన్వేష్



**వర్ధన్నపేట,నవంబర్11(తరంగాలు)** ప్రఖ్యాత తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు డైరెక్టర్ నన్నూరి నర్సిరెడ్డిని తెలుగుయువత మండల నాయకులు మినుముల అన్వేష్ కలిశారు.సోమవారం హైదరాబాద్ లోని ఎన్టీఆర్ భవన్ లో నూతనంగా తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు డైరెక్టర్ గా నియమితులు అయిన నన్నూరి నర్సిరెడ్డిని తెలుగుయువత మండల నాయకులు మినుముల అన్వేష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా అన్వేష్ మాట్లాడుతూ టీడీపీ లో పార్టీ బలోపేతం కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం దక్కుతుందని ఇందుకు ఉదాహరణ నర్సిరెడ్డి నియామకమే అని అన్నారు.

## తిరుమలలో నేడు కైశిక ద్వాదశి

(మొదటి తరువాయి)



సూర్యోదయం కన్నా ముందుగానే ఊరేగిస్తారు. ఈ ఒక్క రోజే ఉగ్ర శ్రీనివాసుడు ఆలయం నుంచి బయటకు వస్తారు. సంగీతంలో కైశిక అను ఒక రాగముంది. భక్తుడు ఆ పరంధాముని ఈ రాగంతో కీర్తించారు కనుకే కైశిక ద్వాదశి అని పిలుస్తారు. శ్రీనంబదువాన్ (సత్యమూర్తి) అనే భక్తుడు స్వామివారికి సంకీర్తనార్చన చేయడానికి వెళుతున్నాడు. మార్గమధ్యంలో బ్రహ్మరాక్షసుడు అడ్డగించాడు. తినేందుకు రాబోగా తాను స్వామివారి సన్నిధిలో గానం చేయడానికి వెళుతున్నానని చెప్పి తిరిగి వస్తానని చెప్పడంతో రాక్షసుడు అంగీకరించాడు. కోనేటిరాయుడి సన్నిధిలో కైశిక రాగంతో సంకీర్తనలను నివేదిస్తాడు. అనంతరం బ్రహ్మరాక్షసుని దగ్గరకు వస్తాడు. రాక్షసుడు ఆశ్చర్యపోయి తన పాపాలకు చింతిస్తాడు. శ్రీరంగనాథుడు రాక్షసుడికి శాప విమోచనం, భక్తుడికి మోక్షం ప్రసాదించారు.స్వామి సన్నిధిలో పరాశరభట్టు కైశిక పురాణాన్ని ఆలపించడం ప్రారంభించారు. ఇప్పటికీ ఆ సంప్రదాయం కొనసాగుతోంది. వరాహ పురాణంలో ఈ కైశిక పురాణాన్ని గురించి వివరించారు. ల్గ÷శిక ద్వాదశి గురించి శ్రీకృష్ణదేవరాయలు తన ఆముక్తమాల్యదలో ప్రస్తావించారు. బ్రహ్మరాక్షసుడు, సత్యమూర్తి గురించి సవివరంగా పేర్కొన్నారు.

# సుప్రీం చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా ప్రమాణం

(మొదటి తరువాయి)

న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా సోమవారం ప్రమాణం చేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్ తదితరులు పాల్గొన్నారు. బాధ్యతలు స్వీకరిస్తున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా.. వచ్చే ఏడాది 2025 మే 13 వరకు సీజేఐగా కొనసాగుతారు. 2019 జనవరి నుంచి సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సంజీవ్ ఖన్నాఈ ఆరేళ్ల కాలంలో 117 తీర్పులు రాశారు. 456 తీర్పుల్లో సభ్యుడిగా భాగస్వాములయ్యారు. ఈవీఎంల నిబద్ధతను సమర్థిస్తూ కీలకమైన తీర్పు వెలువరించారు. ఎన్నికల బాండ్ల పథకం రద్దు, అధికరణం 370 రద్దును సమర్థిస్తూ తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో భాగస్వామిగా ఉన్నారు. జనవరి 18, 2019న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందిన జస్టిస్ ఖన్నా ఆరు నెలల పదవీకాలం తర్వాత మే 13, 2025న పదవీ విరమణ చేయనున్నారు. ఏ హైకోర్టుకైనా ప్రధాన న్యాయమూర్తి కాకముందే సుప్రీంకోర్టుకు పదోన్నతి పొందిన అతికొద్ది మంది న్యాయమూర్తులలో ఆయన ఒకరు. ఢిల్లీ యూనివర్సిటీలో న్యాయవిద్యను అభ్యసించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా.. 1983లో దిల్లీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారు. ట్యాక్సేషన్, ఆర్బిట్రేషన్, కమర్షియల్, కంపెనీ లా కేసులు వాదించారు. 2005 జూన్ 25న ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, 2006 ఫిబ్రవరి 20న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అంతేకాకుండా.. ఆదాయపు పన్ను శాఖకు సీనియర్ స్టాండింగ్ కౌన్సెల్‌గా, క్రిమినల్ కేసుల్లో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా, అమికస్ క్యూరీగా.. పలు విభాగాల్లో కీలక సేవలను అందించారు.

## కాంగ్రెస్ అంటేనే నైకిసాన్!

(మొదటి తరువాయి)

రైతుబంధు ఎగ్గొట్టారు, నేడు యాసంగి పెట్టుబడి సాయానికి పాతరేస్తారట అని ఫైరయ్యారు. దగా పాలనకు ఏడాది పూర్తవుతున్న సందర్భంగా రైతులకు రేవంత్ ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ ఇదేనా అని నిలదీశారు. కాంగ్రెస్ పాలనలో ఇంతకంటే దిక్కుమాలిన ఆలోచన ఇంకొకటి ఉంటదా అని విమర్శించారు. రేవంత్ ఏడాది ఏలికలో తెలంగాణ రైతుకు గోస తప్ప భరోసా లేనే లేదని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఎవరేంటో మరోసారి తేలిపోయిందని చెప్పారు. బీఆర్ఎస్ నినాదం, విధానం జై కిసాన్ అని, కాంగ్రెస్ పాలసీ ఎప్పటికీ నై కిసానే అని మండిపడ్డారు.

## కొనుగోళ్లలో కాంగ్రెస్ తీరు రైతులకు శాపం

(మొదటి తరువాయి)

రైతులకు, కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం శాపంగా మారడం శోచనీయమన్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కనీస మద్దతు ధరకు కూడా అమ్ముకోలేని దుస్థితికి తెలంగాణ రైతాంగాన్ని చేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. సీసీఐ, రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా పత్తి కొనుగోలు చేయబోమని రాష్ట్ర జిన్నింగ్, మిల్లుల యాజమాన్యాలు ప్రకటిస్తే సమస్యకు పరిష్కారం చూపే కనీస ప్రయత్నం చేయకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. పత్తి రైతులు రోడ్లెక్కి లబోదిబోమంటుంటే అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్లా.. లేనట్లా అని ప్రశ్నించారు. రాష్ట్ర మార్కెటింగ్ శాఖ అలసత్వం, సమన్వయ లోపంతో పత్తి రైతులు చిత్తవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఫోటోలకు ఫోజులిచ్చిన మంత్రులు ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. పంట చేతికి వచ్చిన ఈ సమయంలో రైతుల జీవితాలతో చెలగాటమాడటం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిల్లుల వద్దకు చేరిన పత్తి లారీల లోడ్లతో రైతులు ఎన్ని రోజులు ఎదురుచూడాలన్నారు. పక్క రాష్ట్రాల ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనడానికి సమయం ఉన్న ముఖ్యమంత్రి, మంత్రులకు రైతుల సమస్యలు పట్టించుకునే సమయం లేదా అని అడిగారు. తేమ శాతం సడలింపు, కొత్త నిబంధనల విషయమై ఢిల్లీకి వెళ్లి సీసీఐ అధికారులకు విజ్ఞప్తి చేసే తీరిక లేదా అని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మొద్దునిద్ర వీడి తేమ శాతం సహా ఇతర నిబంధనల విషయంలో కేంద్రంపై, ఒత్తిడి తేవాలని, అన్ని కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు జరిగేలా చూడాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అంటూ హరీష్‌రావు ఎక్స్‌లో పోస్టు చేశారు.

## తెలంగాణలో 13మంది ఐఎఎస్‌ల బదిలీ

(మొదటి తరువాయి)




నియమించారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ కార్యదర్శిగా అదనపు బాధ్యతల్లో స్మిత సబర్వాల్ కొనసాగనున్నారు. మహిళ, శిశు సంక్షేమం, ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా అనిత రామచంద్రన్, రవాణాశాఖ కమిషనర్‌గా కె. సురేంద్ర మోహన్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్‌గా సీహెచ్ హరికిరణ్, ట్రాన్స్ కో సీఎండీగా డి. కృష్ణ భాస్కర్ నియమిస్తూనే డిప్యూటీ సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అదనపు బాధ్యతల్లో కృష్ణభాస్కర్ కొనసాగనున్నారు. ఆరోగ్యశ్రీ ట్రస్టు సీఈవోగా శివశంకర్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి డైరెక్టర్‌గా సృజన, ఇంటర్ బోర్డు కార్యదర్శిగా ఎస్. కృష్ణ ఆదిత్యలు నియమితులయ్యారు.

# సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మొద్దు

-సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి


-వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య



**వర్ధన్నపేట ప్రతినిధి ,నవంబర్ 11(తరంగాలు ):** సైబర్ నేరాలు అధికం అవుతున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఈ విషయమై విద్యార్థులు ప్రజల్లో అవగాహన కల్పించాలని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య సూచించారు.సోమవారం వర్ధన్నపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్థానిక పోలీసులు విద్యార్థులకు సైబర్ నేరాలు,డయల్ 100 ప్రాముఖ్యత,రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏసీపీ నర్సయ్య మాట్లాడుతూ సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మి పోసపోవద్దని,ఎవరైనా బ్యాంకు అకౌంట్,ఆధార్,పాన్ కార్డు,ఓటీపీ వంటి వివరాలు అడిగినట్లయితే వారికి ఎలాంటి వివరాలు తెలపకూడదని, అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే 100 కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందజేయాలని అన్నారు. అదేవిదంగా రోడ్డు ప్రమాదాల భారిన పడకుండా ద్విచక్ర వాహనదారులు తలకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని,కారు డ్రైవింగ్ చేసే సమయంలో సీట్ బెల్ట్ ధరించి వాహనం నడుపాలని తెలిపారు.మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎస్సై రాజు,పోలీస్ కానిస్టేబుల్లు, అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ చేసిన

-ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత,బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పారుపటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, నవంబర్ 11(తరంగాలు)** రాయపర్తి పెరికేడు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బిఆర్ఎస్ పార్టీ కి చెందిన నల్ల వెంకన్న భార్య నల్ల ఎల్లమ్మ, సుతారి లక్ష్మి కాంత్ భార్య సుతారి యశోద కుటుంబాలను మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత,బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పారుపటి శ్రీనివాస్ రెడ్డి పరమార్శించారు.అనంతరం బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు జాజు నాయక్, స్థానిక మాజీ సర్పంచ్ చిన్నల రాజబాబు,మాజీ ఎంపీటీసీ లిబండి రాజబాబు, మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల మహేందర్ రెడ్డి,బద్దం వేణుగోపాల్ రెడ్డి,వీరాస్వామి, భాషబోయిన సుధాకర్, కోలా సంపత్,గబ్బేట యాకయ్య, అంజాద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకల్లో ఈగ మల్లేశం



**వర్ధన్నపేట,నవంబర్11(తరంగాలు):** మొదటి పుట్టినరోజు జరుపుకుంటున్న చిరంజీవిని కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పాల్గొన్నారు.వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు సిలువేరు కుమారస్వామి మనవడి పుట్టినరోజు వేడుకకు ఈగ మల్లేశం హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు అనిమిరెడ్డి మధుసూదన్ రెడ్డి,భాషబోయిన సంపత్ యాదవ్, కరిమిల్ల సంపత్ రావు,వెంకటేశ్వర రావు,పట్టణ ప్రముఖులు,రాజకీయ నాయకులు,కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# కడు పేదలకు గురు దక్షిణ స్వచ్ఛంద సంస్థ చేయూత

**వరంగల్ ప్రతినిధి, నవంబర్11(తరంగాలు):** గురుదక్షిణ సంస్థ నిత్యాన్నదానంలో అనేకమంది అనాధవృద్దులు, కడు పేదలు,మానసికస్థితి కోల్పోయిన వారు, అందులు,వికలాంగులు,రోజువారీ కూలీలు, ప్రయాణికుల తోపాటుగా హాస్పిటల్స్ లో ఉన్న పెషేంట్ అటెండర్స్ కు దాతల సహాయంతో ఆరోగ్యకరమైన భోజనం అందచేస్తున్నారు.ఈ నిత్యన్నదాన యజ్ఞం నిరంతరం కొనసాగుటకు అనేకమంది దాతల సహాయం ఉంటుందని సంస్థ వ్యవస్థాపకురాలు ధనలక్ష్మి తెలిపారు.తమ సంస్థకు సహకారం అందజేస్తున్న ప్రతీ దాత కుటుంబం సుఖ శాంతులు కలిగి ఉండాలని కోరుకుంటున్నామని ధనలక్ష్మి అన్నారు.సోమవారం జరిగిన



నిత్యాన్నదానంలో దాతలు,ప్రొఫెసర్ డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్ జన్మదినోత్సవం సంద్భంగా వారి కుటుంబ సభ్యులు వరంగల్ రైల్వే స్టేషన్ ప్రాంతంలో వందలాది మంది అవసరార్థులకు మహోన్నత అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆకలికి మించిన అవసరం అంటూ ఏమి లేదని,అన్ని దానాలకన్న అన్నదానం మిన్న అని అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు ధనలక్ష్మి-శ్రీనివాస్,వాలంటీర్ సురేష్, ప్రొఫెసర్ డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్,రాజేష్ ఖన్నా,తిరుపతి నాయక్,చింతల అనిల్,సిరిగిరి రవి,తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పత్రికల ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టాలి

ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టి ఋణభారంతో బ్రతుకులీడుస్తున్న పాత్రికేయులను ఆదుకోవాలని జాతీయ జర్నలిస్ట్ యూనియన్ (ఎన్.యు.జె.(ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌని అన్నారు.తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ కామారెడ్డి జిల్లా కమిటీ ఎన్నిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ అధ్యకతన సోమవారం రోజున జిల్లా కేంద్రంలో జరిగినది.ఈ కార్యక్రమానికి ఎన్.యు.జె. జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌని ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ప్రజాస్వామ్య విలువలు కాపాడడం లోనూ అలాగే ప్రజా సమస్యలు వెలుగులోకి తీసుకురావడమే కాకుండా వాటి పరిష్కారానికి కూడా కృషి చేస్తున్న చిన్న పత్రికల పరిస్థితి చాలా దయనీయంగా ఉందన్నారు.గత ప్రభుత్వం ఎన్నో ప్రమాణాలు చేసినప్పటికీ ఒక్కటి అమలుకు నోచు కోలేదని వందలాది చిన్న పత్రికలు ఎంపానెల్మెంట్ లేక ప్రభుత్వ ప్రకటనలు రాకపోవడంతో ఆయా పత్రికల యాజమాన్యాలు దుర్భర పరిస్థితి ఎరుకొంటున్నాయని వీటి గురించి అన్నీ విషయాలు స్పష్టంగా తెలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే వీటిని ఆదుకొని తెలంగాణ అస్తిత్వాన్ని నిలబెట్టాలని అన్నారు.ప్రభుత్వం



వెంటనే పట్టించుకుని,ఆర్థిక సహాయ ప్యాకేజీలను ప్రకటించాలని ఆయన కోరారు. అలాగే తెలంగాణ మీడియా పాలిసినీ ప్రకటిండం, తెలంగాణ ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఇంకా,తెలంగాణ భూమి పుత్రులైన పాత్రికేయులకు మాత్రమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు తమ జీవితాన్ని పత్రికా రంగానికి అంకితం చేసి,ప్రజల గొంతుకగా నిలుస్తున్నారన్నారు.అలాగే జర్నలిస్టు స్కీమ్ లలో యూనియన్ల పాత్రను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా టి.ఎస్.జె.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న యూనియన్లు జర్నలిస్టు ల సంక్షేమం కోసం కాకుండా తమ వ్యక్తిగత ప్రయో జనాలకే పరిమితమయ్యాని అలా కాకుండా తాము ఒక ప్రత్యామ్నాయ జర్నలిస్టు ఉద్యమ నిర్మాణానికి శ్రీకారం చూట్టామని అన్నారు.ఇంకా ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బాపిరెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు కామారెడ్డి జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షుడిగా బోకల వేణు,ఉపాధ్యక్షులుగా నిస్సి సామ్ సన్,కుంటోళ్ల యాదయ్య, సాయిబాబా, ప్రధాన కార్యదర్శిగా రావులపల్లి మధు,సంయుక్త కార్యదర్శిగా బాలవంతుల శ్రావణ్,కోశాధికారిగా సాంకే నారాయణ,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా కాంబ్లే బాలాజీ,రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎండి. ఇలియాస్,సంయుక్త కార్యదర్శిగా సీనియర్ పాత్రికేయులు కౌసర్ అలీ ఎన్నికయ్యారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

## మిల్లుల్లో అమ్మిన సన్నధాన్యంకు బోనస్ ఇవ్వాలి..


**-జిల్లా మంత్రులు సీఎంను ఒప్పించాలి మాజీ మార్కెట్ చైర్మన్.చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



మిర్యాలగూడ,ఆర్సీ నవంబర్11(తరంగాలు)
నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో పండించిన సన్నధాన్యమును రైతులు రైస్ మిల్లల్లో అమ్మిన ప్రభుత్వం రూ 500 బోనస్ అందజేయాలని రైతుబంధు మాజీ జిల్లా అధ్యక్షుడు ఇంత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. మిర్యాలగూడ మండలం యాదిగారి పల్లి అవంతిపురం రైస్ మిల్లుల వద్ద ధాన్యం కొనుగోళ్ళను ఆయన సోమవారం పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతుల తెచ్చిన సన్నధాన్యమును పరిశీలించి వారికి మిల్లుల వారిచ్చిన ధరలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేమశాతం కారణంగా సన్నధాన్యమును రైతులు రైస్ మిల్లులోనే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉన్నందున దీని గురించి జిల్లా మంత్రులు సీఎం రేవంత్ రెడ్డికి సమగ్రంగా వివరించాలన్నారు.గత వానకాలం సీజన్లో క్వింటాలకు 2600 నుంచి 2700 వరకు సన్నధాన్యంకు ధర లభించాయని ఈసారి 2200 కే పరిమితమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈఏడాది రైతుబంధు, రైతు భరోసా ప్రభుత్వం ఇవ్వలేదని బోనస్ కూడా వర్తింప చేయకపోతే రైతులు అన్యాయమైపోతారని అన్నారు. పెట్టుబడి వ్యయం మూడింతలు పెరిగిందని రైతులకు ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర ఏమాత్రం సరిపోవడం లేదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన బోనస్ ఇస్తే రైతులకు కొంత ఉపశమనం కలుగుతుందన్నారు. ఐకెపి మార్కెట్ లో అమ్మిన ధాన్యముకు మాత్రమే బోనస్ ఇస్తామని ప్రకటించడం ప్రభుత్వం బోనస్ ఎగవేతకు చేసిన కుట్రని ఆరోపించారు. ఎంతో శ్రమపడి పండించిన రైతులకు గిట్టుబాటు ధర లభించేలా బోనస్ వర్తింపజేయాలని కోరారు. ఆయన వెంట రైతులు ఉన్నారు

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే దేశ ప్రగతికి దిక్సూచి కులగణన

**-కాంగ్రెస్ యూత్ నాయకులు జోగు వినయ్**



జఫర్గడ్,నవంబర్ 11(తరంగాలు):
బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే దేశ ప్రగతికి దిక్సూచి అందులో భాగమే కులగణన అని కాంగ్రెస్ యూత్ నాయకులు జోగు వినయ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులగణన వలన కలిగే ప్రయోజనాలను కార్యకర్తలంతా ప్రజల్లోకి తీసుకువెళ్ళాలన్నారు . ప్రతిపక్షాల అర్థరహితమైన రాజకీయ విమర్శలని ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ ప్రజలను చైతన్యపరచాలాన్నారు. కులగణన ప్రాధాన్యాన్ని ఇంటింటికి చేరవేసి, సర్వే సమయంలో కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సందేహాలు నివృత్తి చేస్తూ ముందుకు సాగి పార్టీకి ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా పనిచేయాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

## దేశ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన మహనీయుడు అబ్దుల్ కలాం ఆజాద్

**-ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన**

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**





వరంగల్ ప్రతినిధి, నవంబర్ 11(తరంగాలు):
దేశ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన మహనీయుడు అబ్దుల్ కలాం ఆజాద్ అని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు.సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అబ్దుల్ కలాం ఆజాద్ 137వ జయంతి వేడుకలను జిల్లా మైనారిటీ శాఖ అధికారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ముఖ్య అదితిగా పాల్గొని అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లార్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతరత్న, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ 11 ఏళ్లు విద్యాశాఖ మంత్రిగా ఎనలేని సేవలు అందించి,జాతీయ విద్యా విధానం అమలు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో మరియు అదనపు కలెక్టర్ (ఇంచార్జ్ )విజయలక్ష్మి, ఆర్డీవో ఉమారాణి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రమేష్, డిఆర్డిఓ పిడి కౌశల్య దేవి, జెడ్పిసిఓ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాలికల చదువు సమాజానికి వెలుగు





**-మైనార్టీ వెల్ఫేర్ డే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

స్టేషన్ ఘనపూర్, నవంబర్11(తరంగాలు):
మైనారిటీ విద్యార్థుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని,బాలికల చదువు సమాజానికి వెలుగు అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి అన్నారు.మహనీయుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, మొట్ట మొదటి విద్యా శాఖ మంత్రి,మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్లో నిర్వహించిన మైనార్టీ వెల్ఫేర్ డే వేడుకల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.గురుకుల విద్యాలయాలను అధునాతనంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను నెలకొల్పా బోతుందని పేర్కొన్నారు. గతంలో విద్యాశాఖ మంత్రిగా తాను ఉన్నప్పుడు మైనార్టీ గురుకుల పాఠశాలలో ఏర్పాటు కృషి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాష్ట్రంలో 1000 కి పైగా గురుకులాలు ఉన్నాయని,ఇందులో చదువుతున్న ఒక్కో విద్యార్థిపై రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి 1,25,000 ఖర్చు చేస్తుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, భవిష్యత్తులో సమాజ అభివృద్ధిలో భాగం కావాలని విద్యార్థినులకు సూచించారు. ఆడవారికి అవకాశం ఇస్తే ఆకాశమే హద్దుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని స్పష్టం చేశారు.బాలికలు విద్యను సాధనంగా చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.బాగా చదువుకుని తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు.

# ధాన్యం అంతటికి బోనస్ అందించాలి..

**-మద్దతు ధరతో ధాన్యాన్ని కొనుగోలు చేయాలి జూలకంటి రంగారెడ్డి**



మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 11(తరంగాలు)
మిర్యాలగూడ రైతులు పండించిన ధాన్యం అంతటికి బోనస్ అందించాలని, మద్దతు ధరతోపాటు బోనస్ అందించి రైతులను ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సీపీఎం' కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి మాత్రమే బోనస్ ప్రకటించిందని అలా కాకుండా దొడ్డురకం ధాన్యానికి కూడా బోనస్ అందించాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో సన్నధాన్యం విక్రయించేందుకు అనేక నిబంధనలను పెట్టారని, ఆ నిబంధనలకు అనుగుణంగా ధాన్యం అమ్ముకునే పరిస్థితిలో రైతులు లేరన్నారు. ధాన్యాన్ని ఆరబెట్టడం, తూర్పారపట్టేం దుకు స్థలం, సమయం లేదని, మిల్లుల్లో నేరుగా పచ్చిధాన్యం తీసుకోవడం వల్ల మిల్లుల్లోనే ధాన్యం అమ్ముకుంటున్నారన్నారు. మిల్లుల్లో అమ్మే ధాన్యాన్ని యూనిట్గా తీసుకోని అక్కడ ధాన్యం విక్రయించిన రైతులకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతేడాది వానాకాలం సీజన్లో రూ.2700 నుంచి రూ.3వేల వరకు ధర పెట్టారని ఇప్పుడు రూ.2150 నుంచి రూ.2200 వరకు కొనుగోలు చేయడం సరైందికాదన్నారు. నిబంధనలను సడలించి ధాన్యం అంతటికి మద్దతు ధరకు కొనుగోలు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మద్దతు ధర కల్పించే విషయంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈసమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీశ్చంద్ర, రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, శశిధర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి..





**-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ బ్యూరో,నవంబర్ 11(తరంగాలు):
స్వాతంత్ర్య సమరయోధుడిగా,భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.సోమవారం భారతరత్న,కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి మౌలాన అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జనగామ కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ , ఇతర జిల్లా అధికారులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.దేశ విద్యా వ్యవస్థను అబుల్ కలాం ఆజాద్ తీర్చిదిద్దారని 11 సంవత్సరాలు విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించి, జాతీయ విద్యా విధానం అమలు చేశారని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేసారు రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా, రాజకీయవేత్తగా అనేక సేవలందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కలెక్టర్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో కలెక్టరెట్ ఏవో మన్సుర్,బీసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463


# కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి


**-కేంద్ర ప్రభుత్వం జనగణనతో పాటు సమగ్ర కుల గణన చేపట్టాలి**
**-వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం**



**వర్ధన్నపేట ప్రతినిధి ,11నవంబర్ (తరంగాలు):** దేశ వ్యాప్తంగా ఓబీసీ కులాల జనాభా,చట్ట సభలలో బీసీ రిజర్వేషన్లు,కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండలంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు కేంద్రంలోని బిజెపి పార్టీ 2025 లో చేపట్టబోయే జనగణనతో పాటు సమగ్ర కుల గణన చేపట్టాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన, సమగ్ర కుటుంబ సర్వే చేయడం యావత్ తెలంగాణ ప్రజలు హర్షించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెపుతున్నారని అన్నారు.కుల గణనలో బీసీ కులాల ప్రజలు,యువకులు, ఉద్యోగస్తులు,మేధావులు,బీసీ కుల సంఘ నాయకులు కుల గణన సర్వేలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి సర్వేకు ప్రజలందరూ ఎన్యుమిలేటర్లకు సహకరించాలని కోరారు.కుల గణన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా 139 బీసీ కులాలకు చెందిన ప్రజలు ఎక్కడికక్కడ తమ తమ కులాల జనాభా లెక్కల వివరాలను ఇంటింటికి వచ్చే ఎన్యూమిలెటర్లకు సమగ్ర కులాల వివరాలు అందజేయాలని కోరారు.కుల జనగణన జరిగితే బిజెపి పార్టీలోని ఆధిపత్య కులాలకు చెందిన నాయకుల గ్లోబల్ ప్రచారాన్ని తిప్పి కొట్టి హిందూ సహజ ఐక్యత దెబ్బతినకుండా హిందూ ప్రజల ఐక్యత చాటాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఎస్సీ,ఎస్టీ ప్రజల జనాభా లెక్కలు లెక్కించి వారి స్థానాలకు రిజర్వేషన్లు కేటాయించి వారికి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇస్తుంటే హిందూ సమాజం యొక్క ఐక్యత దెబ్బతింటుందని అనడం సిగ్గు చేటు అన్నారు.దీనిపై కేంద్ర,రాష్ట్ర బీజేపీ నాయకులు ఆలోచించాలని హితువు పలికారు.అసెంబ్లీలో పార్లమెంటులో ఎస్సీ ఎస్టీ రిజర్వుడు స్థానాలలో నిలబడిన బిజెపి అభ్యర్థులకు ఓట్లు వేయడం లేదా అని బిజెపి పార్టీ అడిగారు.తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుల గణనకు ఆటంకాలు సృష్టించే ఆధిపత్య కులాల శక్తుల పట్ల బీసీ కులాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను గాలికి వదిలేసి 10 సంవత్సరాలు ఫామ్ హౌస్ లో పడుకున్న రాజకీయ అజ్ఞాతవాసి బిఆర్ఎస్ ప్రతిపక్ష నేత కెసిఆర్ అని అన్నారు. తెలంగాణ ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అడ్డం పెట్టుకొని కుటుంబ పాలన నడిపి లక్షల కోట్లు కొల్లగొట్టిన దుర్మార్గుడు కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ సమాజంలో దాదాపు 93శాతం ఉన్న బహుజనులు 65శాతం పైగా ఉన్న బీసీ కులాల కుల గణన రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంటే పది సంవత్సరాలు తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించకుండా ఫామ్ హౌస్ లో మొద్దు నిద్రపోతున్న కేసిఆర్ ప్రతిపక్ష నాయకుడిగా అనర్హుడు అని అన్నారు.సమగ్ర కుల గణనను వ్యతిరేకిస్తున్న బీజేపీని బీసీ కులాల ప్రజలు నిలదీయాలని,2014 కేంద్రంలో బిజెపి అధికారంలోకి రాకముందు దేశవ్యాప్తంగా సమగ్ర కుల గణనకు డిమాండ్ చేసిన బీజేపీ పార్లమెంటులో ఆందోళన చేసింది.అధికారంలోకి వచ్చాక కుల గణన కాదు కదా 15శాతం ఉన్న అగ్రకులాలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించారు.2023లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తే తెలంగాణలో బీసీని ముఖ్యమంత్రి చేస్తానని ప్రకటించిన బీజేపీ,బీసీ కుల గణనకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లను సమర్థిస్తున్నది మరి బీజేపీ దేశవ్యాప్త కుల గణను ఎందుకు చేయడం లేదని అన్నారు. రాష్ట్ర బీజేపీ నాయకత్వం కేంద్రంలో ఉన్న బీజేపీ పెద్దలను ప్రశ్నించడం లేదని తెలంగాణ ప్రజలు,బీసీ ప్రజలు ఆలోచన చేయాలని అన్నారు.ఈ రాష్ట్రంలో బీజేపీ,బీఆర్ఎస్ కుమ్మకు రాజకీయాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

# సమగ్ర సర్వేలో విధులు నిర్వహించే ఎన్యుమరేటర్లకు గుర్తింపు కార్డులు






**జనగామ బ్యూరో, నవంబర్ 11(తరంగాలు):** సమగ్ర సర్వే లో విధులు నిర్వర్తించే ఎన్యూమరేటర్లందరికీ సరియైన శిక్షణ ఇచ్చి,ఎలాంటి లోపాలు తలెత్తకుండా, నమూనా లోని వివరాలను తెలియజేస్తూ, శిక్షణ ఇచ్చిన సమయంలోనే గుర్తింపు కార్డులను జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు .

# జోగిపేట మార్కెట్ కమిటీ మొదటి సమావేశం



**సంగారెడ్డి, నవంబర్ 11(తరంగాలు):** సంగారెడ్డి జిల్లా జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన బాధ్యతలు చేపట్టిన చైర్మన్, వైస్ చైర్మన్,డైరెక్టర్లు సోమవారం కార్యాలయంలో మొదటి సమావేశాన్ని నిర్వహించుకున్నారు.ఈ సమావేశంలో భవిష్యత్ ప్రాణాలికలపై చర్చించారు.అదేవిధంగా రైతులకు ప్రయోజనం చేకూర్చే పనులు చేపట్టాలో వారు సమావేశంలో చర్చించారు.ఈ సమావేశంలో చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ సత్యనారాయణ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శివరాజ్, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పై నమ్మకం పెంచేలా "అధికారులు పనిచేయాలి"





**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**వరంగల్ ప్రతినిధి, నవంబర్11(తరంగాలు)** ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి ప్రజలకు ప్రభుత్వం పై నమ్మకం పెంచేలా అధికారులు పనిచేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సూచించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు అదనపు కలెక్టర్ ఇన్చార్జ్ విజయలక్ష్మి, ఆర్డీవో ఉమరాణి, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి పాల్గొని ప్రజల సమస్యల పైన వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో మొత్తం దరఖాస్తులు 95 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కువగా రెవెన్యూ భూ సంబంధిత సమస్యల పై దరఖాస్తులు రాగా అందులో ఎక్కువ మొత్తం దరఖాస్తులు రెవెన్యూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు 45 వచ్చాయని, కలెక్టరేట్ కి సంబంధించిన దరఖాస్తులు 10,జిల్లా ఉపాది శాఖకి 6 చొప్పున వచ్చాయని,మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన పలు రకాల సమస్యల పైన దరఖాస్తులు వచ్చాయని, వాటిని సంబంధిత శాఖల జిల్లా అధికారులకు ఎండార్స్మెంట్ చేస్తూ తరగతిన పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారం వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలని వెంట వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో రాస్తారోకో

**-గ్రామాలకు బస్సు సౌకర్యాలు కల్పించాలి**





**ఆంధోల్ ఆర్సీ ,11నవంబర్ (తరంగాలు):** విద్యార్థుల సమస్యలపై ఏబీవీపీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. సోమవారం జోగిపేట పట్టణంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో గ్రామాలకు సరైన సమయంలో బస్సు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు రాస్తారోకో చేసి, వెంటనే ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. నారాయణఖేడ్ వయా జగిర్యాల మీదుగ బస్సు సౌకర్యం లేనందువలన కాలేజీకి వెళ్లే విద్యార్థులకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందన్నారు.మండల కేంద్రం నుండి గ్రామాలకు బస్సు సౌకర్యం లేనందువలన ప్రభుత్వానికి,ఆర్టీసీ బస్సు డిపో అధికారులకు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు.విద్యార్థుల పట్ల చులకన భావం లేకుండా వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి రజనీకాంత్,సాయి చరణ్, మధుసూదన్, కృష్ణ,మహేష్, శివాజీ, సాయికుమార్, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలి

**-వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు**
**-మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్**



**వర్దన్నపేట ప్రతినిధి ,11నవంబర్(తరంగాలు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని కేంద్రం నిర్వాహకులకు కాంగ్రెస్ పార్టీ వర్దన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,మాజీ జడ్పీటీసీ సభ్యులు కమ్మగోని ప్రభాకర్ గౌడ్,సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్ లు సూచించారు.సోమవారం వర్దన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులు సందర్శించి పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సెంటర్ ఇంచార్జ్ ఈద శిరీష,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాజు,నాంపల్లి యాదగిరి, బీసీ విభాగం నాయకులు మెరుగు రాజాలు గౌడ్, మహిళా సంఘాల సభ్యులు మామిండ్ల రజిత, ఒగ్గుల మాధవి,మెరుగు రజిత,గజ్జెల్లి జ్యోతి,దుబ్బ కవిత,గడ్డం రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బాలల దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు



**కేసముద్రం, నవంబర్ 11, (తరంగాలు):** కేసముద్రం మండలం కల్వల ఆదర్శ పాఠశాల బాలల దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు ఘనంగా జరుగుతున్నాయి కోకో కబడ్డీ వాలీబాల్ టెన్నికాయిట్ మొదలగు ఆటలు కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ ప్రారంభం చేశారు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

**-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



**కేసముద్రం,నవంబర్ 11,(తరంగాలు):** సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం నైనాల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ను సందర్శించారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ గోడౌన్లను పరిశీలించారు.



జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కొనసాగించాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని రవాణా చేయు విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, రైతులకు ఆన్లైన్ విధానం ద్వారా డబ్బులు పడేందుకు తగున ఏర్పాటు చేయాలని సూచించారు. సన్నధాన్యం, దొడ్డు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వేరువేరుగా ఏర్పాటు చేయడం జరిగిందని అందుకు తగిన విధంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు.ప్రభుత్వ సూచనల మేరకు మాయిశ్చర్ చూసి ధాన్యాన్ని సేకరించాలని, తగినన్ని గన్ని సంచులు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్యాడీ క్లీనర్స్, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు త్రాగునీరు, విద్యుత్తు, మరుగుదొడ్ల, సదుపాయం కల్పించాలని సంబంధిత సెంటర్ నిర్వాహకులకు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డి.ఎం.సివిల్ సప్లై కృష్ణవేణి ఎంపీడీవో ఉదయశ్రీ, డిప్యూటీ తాసిల్దార్ ఎర్రయ్య, రాజ్తో కలిసి ప్రత్యేకసైనా మార్కెట్ ప్రత్యేకశ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థలో మార్పులు తెచ్చిన మహానీయుడు ఆజాద్





**-ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు**

**-వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ**



**వర్ధన్నపేట ప్రతినిధి ,11నవంబర్ (తరంగాలు ):** భారత దేశంలోని విద్యా వ్యవస్థలో పలు మార్పులు తెచ్చిన మహానీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ కొనియాడారు.భారతరత్న పురస్కార గ్రహీత కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబ్దుల్ కలాం ఆజాద్ 136 జయంతి వేడుకలను మైనారిటీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ వసుకుల రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ హాజరై ఆజాద్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం అరుణ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయం అన్నారు. విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన ఆజాద్,వారు చేసిన సేవలను కొనియాడారు.ప్రతి సంవత్సరం నవంబర్ 11వ తేదీన జాతీయ విద్యా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఒక రచయితగా, కవిగా, ఉద్యమ నేతగా, విద్యావేత్తగా,రాజకీయవేత్తగా అనేక సేవలందించారని ఆజాద్ మైనారిటీ అభ్యున్నతికి చేసిన సేవలను ఈ సందర్భంగా అరుణ గుర్తు చేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు చేసిన నాటకాలు,పాడిన పాటలు ఎంతగానో అలరించాయి.అదేవిదంగా వకృత్వం, వ్యాసరచన, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిధుల చేతుల మీదుగా బహుమతులు షీల్డ్ లు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ తోటకూరి రాజమణి, మండల విద్యా శాఖ అధికారి శ్రీధర్, ఉపాధ్యాయ బృందం,తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలకు 12000 జీవన భృతి ఇవ్వాలి


**కేసముద్రం,నవంబర్ 11, (తరంగాలు):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 60 లక్షల మంది వ్యవసాయ కూలీలకు12,000 వేతన భృతిని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు.సంఘం రాష్ట్ర కమిటీ ముద్రించన కరపత్రం కేసముద్రం అంబేద్కర్ సెంటర్ లో విడుదల చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సంఘం పిలుపులో భాగంగా నవంబర్ 10 నుండి 24 వరకు గ్రామాలలో విస్తృత ప్రచారం,25నుండి 30 వరకు మండల,డివిజన్ కేంద్రాలలో ఆందోళన కార్యక్రమం,డిసెంబర్ 2న జిల్లా కలెక్టరేట్ మందు ధర్నాలు జయప్రదం చేయాలని ఆయన అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం మీద ఆధారపడ్డ కూలీలు సరైన పని దొరకక పట్టణాలకు వలస పోలేక అర్ధ ఆకలతో జీవిస్తున్నారని అన్నారు.పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు, భరించలేని విద్యా,వైద్యం ఖర్చులు వ్యవసాయ కూలీల జీవన విధానంపై తీవ్ర దుష్ప్రభావం చూస్తున్నాయని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఎన్నికల మేనిఫెస్టోలో వ్యవసాయ కూలీలను గుర్తించి వారికి జీవన భృతి




కింద సంవత్సరానికి 12,600 చెల్లిస్తానని ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాల అన్నారు.వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టం చేసి వారిని కార్మికులుగా గుర్తించి భవన నిర్మాణ కార్మికుల మాదిరిగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా 14 కోట్ల మంది వ్యవసాయ కూలీలు ఉన్నారని వారికి సమగ్ర వేతన కూలీల చట్టాన్ని మోడీ సర్కార్ తీసుకురావాలని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల కట్టయ్య మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీల వద్దకు వెళ్లి విస్తృత ప్రచారం చేయాలని,మండల డివిజన్ జిల్లా కేంద్రాలలో జరుగు ఆందోళనలో వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.సంఘం జిల్లా నాయకులు పెరుమాళ్ళ జానకిరాములు తోపాటు బొమ్మగాని ఎల్లన్న,పైండ్ల యాకయ్య, జక్కుల యాకయ్య,వెంకన్న సుందర్, యాకుబ్,సైదులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కులగనను పకడ్బందీగా నిర్వహించాలి

**-కలెక్టర్ షేక్ రిజ్వాన్ పాషా**



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ పాషా అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలోసర్వేతో



పాటు కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేలో ప్రభుత్వం పొందుపరచి ప్రతి అంశాన్ని పరిశీలించి ఎలాంటి తప్పులు దొరలకుండా నమోదు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించే లా నిర్వాహకులు ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు. కాంటావేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. డెలివరీలను ఎక్కువగా చేయాలని డాక్టర్లకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాధా కిషన్ ఎంపీడీవో సుమన్ నరేందర్ విష్ణు ఎనిమినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**-ఇవ్వకపోతే సీఎం ఇంటిని ముట్టడిస్తాం**

**-విద్యార్థులకు ఇవ్వడానికి7వేల కోట్లు ఉండవు కానీ మూసికి లక్ష 50 వేలు కోట్లు ఉంటాయా**

**-పల్లగొర్ల మోదీరాందేవ్**




**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ గాంధీ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎడ్ల మాలింగం అధ్యక్షతన బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు బకాయిలు 7వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మద్యానికి మంత్రి ఉంటాడు గాని విద్యకు మంత్రి లేకపాయ విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు ఉండవు కానీ మూసి ప్రాజెక్టకు మాత్రం లక్ష 50 వేల కోట్లు ఉంటాయా విద్యార్థుల సమస్యలు అంటే ఈ ప్రభుత్వానికి దున్నపోతు మీద వర్షం కురిసినట్లుగా ఉన్నది కమిషన్లు వచ్చే వాటికి డబ్బులు ఇస్తూ విద్యార్థుల మీద కమిషన్ రాదని విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నారు. గురుకులలో మెరుగైన వసతులు లేక ఇప్పటికి రాష్ట్రవ్యాప్తంగా 75 మంది చనిపోయిన ఈ ప్రభుత్వం మాత్రమే స్పందిస్తలేదు సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలన్నారు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే త్వరలో సీఎం ఇంటిని ముట్టడించి ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లా బీసీ యువజన సంఘం కన్వీనర్ ఎడ్ల మహాలింగం, హరికృష్ణ,వీరేందర్, మహదేవ్,నిఖిల్, భాస్కర్,మణికంఠ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ చేసిన పిడిఎస్ బియ్యం పట్టివేత

**నర్సంపేట ఆర్సీ, నవంబర్11(తరంగాలు):** అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. సోమవారం వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు,నెక్కొండ పోలీసులు సంయుక్తంగా నమ్మదగిన సమాచారం మేరకు అక్రమంగా పిడిఎస్ బియ్యం నిల్వ ఉంచారని



తెలుసుకొని దాడులు చేపట్టారు.గత కొన్ని సంవత్సరాల కాలం నుండి నెక్కొండ మండలంలోని రాజీవ్ నగర్ కాలనీలో పిడిఎస్ బియ్యాన్ని స్థానిక ఎస్ఐ మహేందర్ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా పట్టుకున్నారు.ఎస్ ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం నెక్కొండ లోని రాజీవ్ నగర్ కు చెందిన ఎండీ భాష 110.5 క్వింటాళ్ళ రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ చేయగా పోలీసులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.110.5 క్వింటాల్ 2,76,250 రూపాయలు విలువ గల పిడిఎస్ బియ్యంను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# పోలీస్ అధికారులు,సిబ్బంది ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి






**-జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్...**
**-జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు ఉద్యోగులకు మేఘా హెల్త్ క్యాంప్**

**నల్గొండ ఆర్సీ, నవంబర్ 11(తరంగాలు ):** పోలీస్ అధికారులు,సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని,వారి ఆరోగ్య పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పి జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆధ్వర్యంలో మెడికవర్,అపోలో,ఇండియన్ మెడికల్ అసోసియేషన్,సురక్ష వివిధ హస్పటల్ డాక్టర్ల వారి సహకారంతో జిల్లా పోలీస్ కార్యాలయంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరంలో అధికారులకు, సిబ్బందికి నిపుణులైన కార్డిలజీ , ఆర్థోపేడిక్ , జనరల్ ఫిజిషియన్ , జనరల్ సర్జరీ , ఓఫితలమిక్ , గైనకలజీ , ఈ ఎన్ టి వైద్యులతో సుమారు 1000 మంది సిబ్బందికి పరీక్షలు నిర్వహించి, వైద్యులు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం కెమిస్ట్రీ అండ్ డ్రగిస్ట్ వారి సహకారం తో మందులు పంపిణి చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ....నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి విది నిర్వహణలో ఒత్తిడి కారణంగా సమయానికి ఆహారం,నిద్ర లేకపోవడం వలన అనేక రకాల ఆరోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఉంటుందనీ అన్నారు.ముఖ్యంగా సిబ్బంది విధులతో పాటు ఆరోగ్య దృష్ట్యా పలు జాగ్రత్తలు పాటించాలనీ అన్నారు. ప్రతి రోజూ వ్యాయామం, నడక, యోగాలాంటివి రోజువారీ దిన చర్యలో బాగం చేసుకోవాలని అన్నారు.విధి నిర్వహణే కాకుండా సిబ్బంది వారి సంక్షేమం కొరకు ఉచిత హెల్త్ క్యాంపులు నిరహిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని మరియు వైద్యుల సలహాలను పాటించాలని సూచించారు. ఈ హెల్త్ క్యాంపుకు సహకరించిన మెడికల్ హాస్పిటల్ వైద్యులకు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.అదేవిదంగా మిర్యాలగూడ,దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోనీ సిబ్బందికి హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్,ఎస్బి డిఎస్పీ రమేష్,నల్లగొండ డీఎస్పీ శివ రాం రెడ్డి,సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మినారాయణ,ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాస్, మెడికవర్ కార్డియాలిస్ట్ డాక్టర్ శ్రీధర్, అపోలో డాక్టర్ సల్మాన్, డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ శ్రీనివాస్,ఐ.యం.ఎ ప్రెసిడెంట్ డాక్టర్ పుల్లారావు, సురక్ష హాస్పిటల్ డాక్టర్ రమేష్, డి.సి.హెచ్.యస్ డాక్టర్ మాతృ, విశ్వ హృదయ హస్పటల్ డాక్టర్ నరహరి,డ్రగ్ అండ్ కెమిస్ట్రీ ప్రెసిడెంట్ పరమాత్మ సిఐలు రాఘవరావు, డానియల్, సైదులు, రాజశేఖర్, కొండల్ రెడ్డి, రాజు,ఆర్ఐలు సంతోష్, హరిబాబు, సురప్ప నాయుడు, ఎస్ఐలు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేపై సైబర్ నేరగాళ్ల కన్ను

**-మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య**



**కేసముద్రం,నవంబర్ 11, (తరంగాలు):** సర్వే పేరుతో వచ్చే ఫోన్ కాల్స్,మెసేజ్‌లను ఎట్టిపరిస్థితుల్లో నమ్మవద్దనీ,రాష్ట్ర వ్యాప్తంగా జరిగే కుటుంబ సర్వే లో బాగంగా నేరుగా అధికారులే ఇంటికి వస్తారు తప్ప ఫోన్ లో ఎవరు సంప్రదించరనీ,కాబట్టి ఇట్టి విషయాన్నీ ప్రజలు గమనించి అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య తెలిపారు.కేసముద్రం పోలీసు కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో ఎస్సై మురళీధర్ రాజ్, కలిసి ప్రజలకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే పేరుతో అలాంటి ఫోన్ కాల్స్,మెసేజ్‌లు వస్తే బాధితులు వెంటనే 1930 కి కాల్ చేయగలరనీ సూచించారు.కొంతమంది సర్వే చేస్తున్నామని ఆధార్,పాన్ తదితర పత్రాలు పంపాలని,లేకపోతే తాము పంపించే లింక్ క్లిక్ చేసి వివరాలు నమోదు చేసుకోవాలని నమ్మించి మోసాలకు పాల్పడుతూ వాట్సప్‌కు వెబ్ లింక్‌లు,ఏపీకే లింక్‌లు పంపిస్తారు కావున అట్టి లింకులపై జాగ్రత్తగా ఉండగలరు.అలాగే ఎలాంటి ఆన్ లైన్ మోసాలు జరిగినా కూడా వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయగలను ఈ సందర్భంగా కోరారు.

# డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా పల్లె మధుకృష్ణ గడ్డం వెంకటేష్

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులుగా పల్లె మధు కృష్ణ,గడ్డం వెంకటేష్ ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ద్వితీయ జిల్లా మహాసభలో వారు మూడు సంవత్సరాల కాలంలో డివైఎఫ్ఐ విస్తరణ ప్రజా, యువత సమస్యలపై చేసిన పోరాటాలను సమీక్షించుకొని భవిషత్ పోరాటాలకు రూపకల్పన చేసి యువత ఎదుర్కొంటున్న అనేక అంశాలపై చర్చించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ భవిష్యత్ కార్యాచరణను మహాసభలలో తీసుకోవడం జరిగింది.ఈ నేపథ్యంలో జిల్లాను పట్టిపీడిస్తున్న కాలుష్యానికి వ్యతిరేకంగా,మూసి ప్రక్షాళన కోసం, మెరుగైన వైద్యం విద్య కోసం





డివైఎఫ్ఐ గా అనేక పోరాటాలు నిర్వహిస్తామని వారు అన్నారు. వీరితోపాటు జిల్లా ఉపాధ్యక్షులుగా ఎండి సలీం, భువనగిరి గణేష్, ఉప్పలపల్లి బాలకృష్ణ,ఎండి ఖయ్యూం, జిల్లా సహాయ కార్యదర్శులుగా కవిడే సురేష్, దయ్యాల మల్లేష్, గుడ్డేటి సుర్జిత్, మెట్టు శ్రవణ్, 21మంది జిల్లా కమిటీ సభ్యులతో నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

# మహబూబాబాద్ జిల్లాలో నఖిలీలను అరికట్టాలి



**కేసముద్రం,నవంబర్ 11, (తరంగాలు):** మహబూబాబాద్ జిల్లాలో ఇటీవల కొంతమంది కనీసం సంస్థ ఐడీ కార్డు,అక్రీడిటేషన్ లేకుండా వాహనాలపై ప్రెస్ స్టికర్లు అంటించుకొని, ప్రజలను,అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తున్న సంఘటనలు తమ దృష్టికి వచ్చిందని కొందరు మహబూబాబాద్ జర్నలిస్టులు ఎస్పీ రాంనాథ్ కేకన్ ను వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా అనేక గ్రూప్ లు ఏర్పాటు చేసి అందులో కూడా వర్కింగ్ జర్నలిస్టులను భాగస్వామ్యం చేసి,ఇక్కడ జర్నలిస్టులే లేని ప్రచురితం కాని ఆన్లైన్ పత్రికలకు అధికారులపై తప్పుడు సమాచారం ఇస్తూ స్వప్రయోజనాల కోసం జిల్లా అధికారులను,మండల స్థాయి,గ్రామ స్థాయి వరకూ ఎవరినీ వదలకుండా ఆర్థికంగా,సామాజికంగా బ్లాక్ మెయిల్ చేస్తూ గ్రూప్ లలో తప్పుడు ప్రచారం చేస్తూ ఏదోఒక విధంగా లబ్ది పొందుతూ జర్నలిస్టు విలువలను దిగజార్చుతూ పబ్బం గడుపుతున్న కొంతమంది నఖిలీలపై వారి క్రిమినల్ నేపథ్యంపై పూర్తి వివరాలు సేకరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రాంనాథ్ కేకన్ ని కలసి కొందరు జర్నలిస్టులు వినతిపత్రం సమర్పించారు.

# మహారాష్ట్ర చంద్రపూర్ నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్ గా డాక్టర్ పెరుమాండ్ల



**హనుమకొండ,నవంబర్11(తరంగాలు):** మహారాష్ట్ర చంద్రపూర్ నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్ గా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ నియమితులు అయ్యారు.హనుమకొండ జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు మహారాష్ట్ర చంద్రాపూర్ నియోజకవర్గ అబ్జర్వర్ గా ఏఐసీసీ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి,పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం,మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.కర్ణాటక ఎన్నికల్లో ఇంచార్జ్ గా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పనిచేశారు,ఆ నియోజకవర్గపు క్యాండిడేట్ అత్యధిక మెజారిటీతో గెలవడంలో ముఖ్య పాత్ర పోషించారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పెద్దలు బాధ్యత ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నా అన్నారు.కర్ణాటక ఎన్నికల్లో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాను, అక్కడున్న క్యాండిడేట్ ను గెలిపించిన విధంగా చంద్రాపూర్ నియోజకవర్గం క్యాండిడేట్ ప్రవీణ్ నానాజీ బద్వేకర్ ను కూడా అత్యధిక మెజారిటీతో గెలిపించుటలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కష్టపడతానని అన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**-బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్**



**మిర్యాలగూడ ఆర్సీ,నవంబర్ 11(తరంగాలు):** గత నాలుగు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ,ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తు పట్టించుకోరా అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలలో పూర్తి ఫీజు కడితేనే ఒరిజినల్ ధ్రువపత్రాలు ఇస్తామని కళాశాల యాజమాన్యాలు కరాకండిగా చెబుతున్నాయని లింగం గౌడ్ పేర్కొన్నారు. చదువు పూర్తయిన సర్టిఫికెట్లు రాకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.ఫీజు రియంబర్స్మెంట్కు అర్హత ఉన్నా కొత్తగా కాలేజీల్లో అడ్మిషన్ పొందే విద్యార్థుల దగ్గర నుంచి ముక్కు పిండి మరీ డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు.

# సత్తెమ్మ భౌతికదేహానికి పెండ్యాల హరిప్రసాద్ నివాళి



**నర్సంపేట ఆర్సీ,నవంబర్ 11(తరంగాలు ):** నెక్కొండ మండల కేంద్రనికి చెందిన మరిపెల్లి సత్తెమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,సత్తెమ్మ భౌతికదేహాన్ని సందర్శించి, పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులు మరిపెల్లి సాంబయ్య,సంతోష్ ను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు రామారపు రాము, బూరుగు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతును నిలువునా ముంచుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

-సీసీఐ కావాలనే రైతుల నుండి పత్తి కొనుగోలు చేయడం లేదు

-బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత,నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



**నల్లబెల్లి ,నవంబర్ 11(తరంగాలు):** రైతులు ఎంతో శ్రమకు ఓర్చుకొని పత్తి సాగుచేస్తే,సాగు చేసిన పత్తిని మార్కెట్ లో మద్దతు ధరలకు కొనకుండా రైతులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిట్ట నిలువునా ముంచుతున్నాయని బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత,నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి దుయ్యబట్టారు.సోమవారం నల్లబెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ ఎమ్మెల్యేలు కొనుగోలు కేంద్రాల వద్ద ఫోటోలకు ఫోజులిస్తున్నారు తప్ప ధరల మీద సమీక్ష చేయడం లేదని,పత్తి రైతులను పట్టించుకోవడం లేదని,రాష్ట్ర ప్రభుత్వం పత్తికి మద్దతు ధర 7521 తోపాటు 475 బోనస్ చెల్లించాలని,పత్తి ధర క్వింట 7996 రూపాయలతో వెంటనే రైతు నుండి పత్తిని కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 54 లక్షల పై చిలుకు ఎకరాలలో పత్తి సాగు చేస్తున్నారు.ఆగస్టు సెప్టెంబర్ అక్టోబర్ నెలలో దాదాపు 50 శాతం పత్తి పంట తీసివేస్తున్నారు,పత్తి పంట ఎర్ర బడడం,ఎదగక పోవడం,దిగుబడి మొత్తం పడిపోవడం జరిగిందన్నారు.వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 70 శాతం పత్తి పంట దెబ్బతిన్నదని,ప్రకృతి వైపరీత్యాల చట్టం పత్తి రైతులకు వర్తిస్తుందని బిఆర్ఎస్ పార్టీ తరుపున గతంలోనే ప్రకటన చేశాం స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు లేఖ కూడా గతంలో విడుదల చేయడం జరిగింది,కానీ అధికార పార్టీ ఎమ్మెల్యే కానీ,జిల్లా మంత్రులు కానీ, ముఖ్యమంత్రి కానీ,ఎక్కడ కూడా పత్తి రైతుల సమస్య మీద సమీక్ష సమావేశం నిర్వహించకపోవడం దుర్మార్గమన్నారు.నేడు మొత్తం రాష్ట్రంలో వరి తరువాత పత్తి పంట రెండో ప్రాధాన్యత గల ఎక్కువ విస్తర్ణంలో సాగయ్యే పంట. లక్షలాది మంది రైతులు పత్తి పంట మీద పెట్టుబడి పెట్టి దివాలా తీశారు.వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 8 నుండి 9 క్వింటల్ దిగుబడి రావాలే కానీ 3 క్వింటాలు దాటడం లేదు.ప్రస్తుతం పత్తి పంట వదిలేసి మొక్కజొన్న పంట వేసుకునే పరిస్తితి గ్రామాల్లో కనిపిస్తుంది.సిసిఐ అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా రాష్ట్రంలో పత్తి కొనుగోలు చేయమని రాష్ట్ర కాటన్,మిల్లర్లు ట్రేడ్ యూనియన్ వాళ్లు చెప్పడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు అని అన్నారు.అకాల వర్షలతో పత్తి పంట పూర్తిగా దెబ్బతిని దిగుబడి తగ్గింది,ఎకరాకు ఒకటి నుంచి మూడు క్వింటాల్ కూడా దాటడం లేదు.ఈ తరుణంలో పండించిన రైతు వద్ద నుండి సిసిఐ పత్తి కొనుగోలు చేయకపోవడం రైతులను తీవ్ర ఇబ్బంది పెట్టడమే పత్తి రైతుకు సరైన దిగుబడి రాక పండిన పంటను సీసీఐ అనేక నిబంధనలను విధించి కొనుగోలుచేయడం లేదు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వలన రైతులు తీవ్ర మానసిక వేదనను అనుభవిస్తున్నారు సీసీఐ కొనుగోలు కేంద్రాలలో పత్తి పంట కొనుగోలు చేయకపోవడం వలన ప్రైవేటు వ్యాపారస్తులు, దళారులు తక్కువ ధరకు 5 వేల నుండి 6 వేలకు కొంటున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన అన్ని పంటలకు బోనస్ చెల్లిస్తానని చెప్పి ఈరోజు పత్తి పంటకు బోనస్ ఎగవేయడం జరిగింది.రైతులకు రైతు భరోసా ఇవ్వలేదు, రుణమాఫీని పూర్తిగా చేయలేదు,రైతు పండించిన పంటలకు బోనస్ ఇవ్వలేదు,కౌలు రైతుకు రైతు భరోసా ఇవ్వలేదు,రైతు కూలీలకు సంవత్సరానికి 12000 ఇవ్వలేదు.రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కుడా నెరవేర్చకుండా రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై భవిష్యత్తులో రైతు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని,రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు.పత్తి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పత్రికా ముఖంగా ప్రభుత్వానికి తెలియజేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదు. వ్యవసాయ అధికారులు గెలిచిన ప్రజాప్రతినిధులు మొద్దు నిద్రలో ఉన్నారు. రైతుల ఆవేదనను అర్థం చేసుకోవడం లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

-పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి



**నర్సంపేట ఆర్సీ, నవంబర్ 11(తరంగాలు ):** నెక్కొండ మండలం సూరిపెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గంట దామోదర్ రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరేష్ రెడ్డి,సొసైటీవైస్ చైర్మన్ బరుగు విజయ,నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ లు పిట్టల లక్ష్మి, సల్మాది యశోద,గాదె భద్రయ్య,చార్ల మోహన్ రెడ్డి, వెంకటనారాయణ రెడ్డి, నాంపల్లి శ్రీనివాస్,నుల్లం సాగర్,గుగులోత్ ప్రభాకర్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు మాదటి శ్రీనివాస్, కుంసోత్ శ్రీను,సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన మీడియా పాలసీని ప్రకటించాలి

-తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు నాగేందర్ మాదిగ




**హైదరాబాద్,నవంబర్11(తరంగాలు):** రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 239 ని రద్దుచేసి నూతన మీడియా పాలసీని ప్రకటించాలని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ కోరారు.సోమవారం హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర పౌర సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ డీఎస్ జగన్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అక్రిడిటేషన్లు,హెల్త్ కార్డులు,ఇంటి స్థలాలపై నిర్దిష్టమైన పాలసీని ప్రకటించాలని డిమాండ్ చేశారు.యూట్యూబ్ చానల్స్,చిన్న పత్రికలు వాటి స్థితిగతులను పరిశీలించి అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు.హెల్త్ కార్డులను అన్ని కార్పోరేట్ ఇతర ప్రైవేట్ ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.జర్నలిస్టుల పిల్లలకు కేజీ టు పీజీ ఉచిత విద్యను ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో అందించాలని విజ్ఞప్తి చేశారు.అక్రిడిటేషన్ కమిటీ లో అన్ని జర్నలిస్టు సంఘాలను భాగస్వామ్యం చేసి వారి సూచనలను పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.జర్నలిస్టులపై దాడులను నిరోధించేందుకు ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని అన్నారు.జాయింట్ డైరెక్టర్ ను కలిసిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కల్లపల్లి రాజేందర్ మాదిగ,రాష్ట్ర కార్యదర్శి సుక్క అశోక్ మాదిగ, రాష్ట్ర నాయకులు పెండెల సుమన్,బాలకృష్ణ, భాస్కర్,సత్యనారాయణ,తదితరులు ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పెద్దిని కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**చెన్నారావుపేట,నవంబర్ 11(తరంగాలు):** చెన్నారావుపేట గ్రామ బిఆర్ఎస్ నాయకులు,మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి కంటికి గాయం కావడంతో ఇటీవల తన కంటికి శస్త్ర చికిత్స చేయించుకున్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు పెద్దిని కలిసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, మండల ఉపాధ్యక్షుడు కుసుమ నరేందదర్,మండల యూత్ అధ్యక్షులు మూడు రమేష్, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్మెట సాంబయ్య,మండల నాయకులు సాదు నర్సింగరావు,కడగండ్ల యాకయ్య,బోడ రవి, గుగులోత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా






**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామీ ఆలయం అన్ని హంగులతో అభివృద్ధికి కృషిచేస్తానని నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీ ఛైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి అన్నారు. సోమవారం ఆలయ కార్యాలయంలో నూతన చైర్మన్గా కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులుగా గజ్జెల అమరేందర్, కోడితాల కరుణాకర్, ఆరూర్ వెంకటేష్, రేఖల ప్రభాకర్,మైల్ల అంజయ్య,బండి రవి కుమార్,గుండు జగన్ మోహన్ రెడ్డి,అంబాల ఊశయ్య, ఈతాప రాములు,జక్కల కేతమ్మ, మైసోల్ల వెంకటేశం,కొమిరె బాలేశ్వర్,కందుల శ్రీను,ఎక్స్ అఫిషియో మెంబర్ గా ప్రతాపుర శ్రీనివాసా చార్యులు ధర్మకర్తలుగా నియమించగా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు.శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వెంకటాపురం నందు తేది:11.11.2024 సోమవారం,దేవస్థానం ధర్మకర్తలుగా కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి,శ్రీ కొడితాల కరుణాకర్,అర్రూర్ వెంకటేష్,రేఖల ప్రభాకర్,మైల్ల అంజయ్య,బండి రవికుమార్,గుండు జగన్ మోహన్ రెడ్డి, అంబాల ఊషయ్య, ఈతాప రాములు, జక్కల కేతమ్మ, మైసోళ్ళ వెంకటేశం, కొమిరె బాలేశ్వర్, కందుల శ్రీను,గజ్జల అమరేందర్, ప్రతాపురం శ్రీనివాసచార్యులు ఎక్స్ అఫీషియో మెంబర్ గా ప్రమాణ స్వీకారం చేసి తదుపరి శ్రీ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డిని చైర్మెన్ గా గజ్జల అమరేందర్ ప్రతిపాదించగా బండి రవి బలపరచగా మిగిలిన ధర్మకర్తలందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోగా కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయడమైనది.ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మదాయశాఖ భువనగిరి డివిజన్ పరిశీలకులు వెంకటలక్ష్మీ, దేవస్థానం కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు,అర్చకులు, సిబ్బంది,మండల నాయకులు జనార్ధన్ రెడ్డి,అనంతరెడ్డి, రాంరెడ్డి,నూతి రమేష్ రాజ్,కుంభం విద్యాసాగర్ రెడ్డి, వెంకట పాపిరెడ్డి, రవి,సత్తిరెడ్డి, ఉపేందర్,లింగయ్య, కొత్త వెంకటేశం, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తడక వినయ్ గౌడ్



**నల్లబెల్లి,నవంబర్ 11 (తరంగాలు):** ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని చేతి వృత్తుల వారు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ మండల ప్రధానకార్యదర్శి తడుక వినయ్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం విశ్వకర్మ యోజన పథకం ద్వారా 18 రకాల కులాల అభ్యున్నతికి రూ.13 వేల కోట్లు బడ్జెట్ కేటాయించారన్నారు. ఈ పథకం ద్వారా చేతి వృత్తుల వారికి 15 రోజులు శిక్షణ అందించి శిక్షణ సమయంలో రోజుకు రూ. 500 ఇస్తూ రూ.15 వేల విలువైన టూల్ కిట్ ఉచితంగా అందిస్తారన్నారు . శిక్షణ అనంతరం తక్కువ వడ్డీతో మొదటి విడతగా లక్ష రూపాయలు,రెండో విడతలో రూ.2 లక్షలు రుణం ఇస్తారని,పేద ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా ఈ పథకాన్ని మోదీ ప్రవేశ పెట్టారని, మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారు లకే నగదు వస్తుందన్నారు. మండలంలో అర్హులైన అన్ని కులాల వారు బీజేపీ మండల నాయకులకు వివరాలతో దరఖాస్తు అందజేస్తే ఆన్‌లైన్‌లో నమోదు చేసి రుణం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. పథకానికి ఎంత మంది అయినా దరఖాస్తు చేసుకోవచ్చునని మండల ప్రజలకు తెలిపారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ ఆర్సీ, నవంబర్ 11(తరంగాలు):** ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.అనంతరం జిల్లా అధికారుల సమ్మిళిత సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లా అధికారులే మండలాల ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తుండడం, అలాగే సంబంధిత ఆర్డీవోలు, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ వారి డివిజన్ల పరిధిలోకి వచ్చే ఫిర్యాదులకు సంబంధించిన పరిష్కారం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని,ఆయా మండలాల అధికారులతో ఫిర్యాదుల పరిష్కారంపై తగు చర్య తీసుకునే విధంగా ఎప్పటికప్పుడు సమీక్షించాలని చెప్పారు. ప్రతి అధికారి తన పరిధిలో 2 కి మించి ఫిర్యాదులను పెండింగ్ లో ఉండకుండా చూసుకోవాలన్నారు. నామమాత్రంగా ఫిర్యాదులను తీసుకోవద్దని, తప్పనిసరిగా పరిష్కరించాలని అన్నారు.సామాజిక, ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా ప్రతిరోజు వారికి కేటాయించిన ఇండ్లలో కనీసం 10శాతం ఇండ్లను సర్వే చేయాలని,జిల్లా వ్యాప్తంగా సర్వేను వేగవంతం చేయాలని అన్నారు.అలాగే సర్వే ఫారాలను భద్రపరిచేందుకు ట్రంకు బాక్సులు ఇవ్వనున్నామని, ఎలక్షన్ సామాగ్రి పరిచినట్లుగానే ఈ ఫారాలను భద్రపరచాలని చెప్పారు. గ్రామీణ ప్రాంత ప్రజల జీవనోపాదులు పెంపొందించేందుకు గాను జీవనోపాదులు, అటవీ,చేనేత రంగాల కింద యంత్ర పరికరాల ఏర్పాటుపై దృష్టి సారించాలని,ఎంపీ లాడ్స్, ఇతర పథకాల కింద వీటికి నిధులు వచ్చే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖల అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు.మారుమూల గిరిజన ప్రాంతాలలో సరైన వసతులు లేని నివాస ప్రాంతాలలోని గిరిజనులకు రహదారులు, తాగునీరు ,వైద్యం, ఆరోగ్యం, టెలికామ్, విద్యుత్తు, గృహ నిర్మాణం వంటి కనీస సౌకర్యాలు కల్పించేందుకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన "దర్తి ఆభ జన జాతీయ ఉత్కర్ష అభియాన్" అమలుపై దేవరకొండ, మిర్యాలగూడ వంటి గిరిజన ప్రాంతాలలో అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. ముఖ్యంగా ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 5 ఏళ్లలో 750 గిరిజన తెగలకు సంబంధించిన 5.36 కోట్ల గిరిజనుల కు లబ్ధి చేకూరనుందని, 26 రాష్ట్రాలు ,4 కేంద్ర పాలిత ప్రాంతాలలో సుమారు 80వేల కోట్ల రూపాయలతో ఈ పథకాన్ని అమలు చేసే ప్రతిపాదన ఉందని, నల్గొండ జిల్లాలో గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న 52 గ్రామపంచాయతీలలో ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు ఆమె తెలిపారు .అందువల్ల సంబంధిత డివిజన్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెనుకబడిన ప్రాంతాల గిరిజనులకు మేలు చేయాలని అన్నారు. ఈ పథకం కింద నల్గొండ జిల్లా జాతీయ జాబితాలో చేరేందుకు కృషి చేయాల్సిందిగా ఆమె పిలుపునిచ్చారు.అక్టోబర్ 2 న దేశ ప్రధాని ఈ పథకాన్ని ప్రారంభించారని, అయితే ఈ నెల 15న దేవరకొండ బంజారా భవన్లో ప్రధానమంత్రి ఆన్లైన్ లైవ్ టెలికాస్ట్ ప్రోగ్రాం ఉంటుందని, ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొనే విధంగా చూడాలని అన్నారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 17 ,18 వ తేదీలలో నిర్వహించనున్న గ్రూప్ -3 పరీక్షల నిర్వహణ విషయమై కో-ఆర్డినేషన్ మీటింగ్ తో పాటు, శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, ఇందుకు అధికారులు సంసిద్ధులు కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, ఇతర అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# దేశ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన మహనీయుడు అబుల్ కలాం ఆజాద్





**-జనగామ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో మౌలానా అబుల్ కలాం జయంతి వేడుకలు**

**జనగామ బ్యూరో,నవంబర్ 11(తరంగాలు):** భారత తొలి విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యా వ్యవస్థను అబుల్ కలాం ఆజాద్ తీర్చిదిద్దారని వక్తలు అన్నారు. సోమవారం భారతరత్న, తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను జనగామ జిల్లాకేంద్రం లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల నందు టిఎంఆర్ఐఎస్ ప్రిన్సిపాల్ కుమారస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా మైనారిటీ శాఖ అధికారి రవీందర్,




జనగామ మునిసిపల్ ఛైర్మెన్ పోకల జమున, కౌన్సిలర్ సమద్, కో ఆప్షన్ సభ్యులు మసి ఉర్ రెహమాన్, న్యాయవాది జమాల్ షరీఫ్, కాంగ్రెస్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు జఫర్ షరీఫ్, అజర్, హుమ్ సాత్ ఫౌండేషన్ అధ్యక్షులు యాకుబ్ పాషాలు పాల్గొని అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పదకొండు ఏళ్లపాటు విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించారని,జాతీయ విద్యా విధానం అమలు చేశారని కార్యక్రమంలో పాల్గొన్న వక్తులు గుర్తు చేశారు.రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా, రాజకీయవేత్తగా అనేక సేవలందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కుమారస్వామి మాట్లాడుతూ తమ పాఠశాల లో కలాం పుట్టిన రోజు వేడుకలు విద్యార్థులు వారి తల్లిదండ్రుల, అలాగే ముఖ్య అతిధుల సమక్షంలో ఘనంగా జరుపు కోవడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా మైనారిటీ అధికారి రవీందర్ మాట్లాడుతూ ఈ సందర్భంగా తాము విద్యార్థులకు అందించే సేవలను ఇంకా మెరుగు పర్చుకునే క్రమంలో తల్లిదండ్రుల సలహాలు, సూచనలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

# పత్తి రైతులను ఆదుకోవాలి

**-నాడెం శాంతి కుమార్**

**నర్సంపేట ఆర్సీ, నవంబర్ 11(తరంగాలు):** నర్సంపేట కాటన్ అసోసియేషన్ (సీసీఐ) నిర్ణయంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ నాడెం శాంతి కుమార్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీజన్ ప్రారంభంలో వర్షాభావం ఆ తర్వాత భారీవర్షాలతో పత్తిచేలుజాలు,పట్టిపోయాయి తెగుళ్లు,చీడపీడల బెడద కూడా ఈ సారి తీవ్రంగా ఉంది. ఫలితంగా దిగుబడి ఎకరానికి 10-12 క్వింటాళ్లకు బదులు.5- 6 క్వింటాళ్లకు పడిపోయింది. ఒకపక్క పంట దిగుబడి తగ్గి ఎరువులు,పురుగు మందులు, వ్యవసాయ కూలీలు ఖర్చులు ఎక్కువ కావడం ఆర్థిక భారంతో రైతన్నలు ఆందోళన



చెందుతున్నారని,పండించిన ఆ కాస్త పంట నైనా అమ్ముకొని పంట పెట్టుబడి కొరకు చేసిన అప్పులు కొంత మేరకైనా తీరుద్దామనేలోపే సీసీఐ ఎల్ 1,2,3 నిబంధనలు పెట్టడం వలన సోమవారము నుండి జిన్నింగ్ మిల్లర్ల సమ్మెతో కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతు సోదరులు ఆందోళన చెందుతున్నారన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతులను ఆదుకుంటున్నామని గొప్పలు చెబుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం పత్తి రైతుల సమస్య మీద ఒక అవగాహన లేకుండా గాలికి వదిలేశారని మండిపడ్డారు.తెలంగాణ జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ వారి కొనుగోలు బంద్ పెట్టడంతో రైతు సోదరులు రోడ్డు మీద పడే పరిస్థితి కల్పించిన కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కనువిప్పు కలిగి వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకొని పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి, పత్తిని కొనుగోలు చేయించి రైతు సోదరులను ఆదుకోవాలని ఒక రైతు బిడ్డగా విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు.

# ప్రపంచాన్ని మార్చగల అత్యంత శక్తివంతమైన ఆయుధం చదువు

**-జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య**



**నర్సంపేట ఆర్సీ,నవంబర్ 11(తరంగాలు):** ప్రపంచాన్ని మార్చగల అత్యంత శక్తివంతమైన ఆయుధం చదువు ఒక్కటే అని జాతీయ అవార్డు గ్రహీత,వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య అన్నారు.సోమవారం జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సాయిరెడ్డిపల్లి గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో జాతీయ అవార్డు గ్రహీత,వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. యాదగిరి ఆధ్వర్యంలో కొన్ని పండ్లు,పూల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ మంచి వాతావరణం అందించడానికి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు.అదేవిధంగా స్వాతంత్ర్య సమరయోధులు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి వన ప్రేమికుడు సమ్మయ్య ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. వివేక్ కే. వెంకటేశ్వర్లు, ఏ. గీత, అంగన్వాడి టీచర్ సునీత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నాగపూరి రాజా గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన పర్వతగిరి ప్రెస్ క్లబ్ సభ్యులు



**తరంగాలు/పర్వతగిరి:** సామాజిక తెలంగాణ దినపత్రిక పర్వతగిరి మండల రిపోర్టర్ నాగపురి రాజా గౌడ్ తండ్రి సినియర్ కాంగ్రెస్ నాయకులు నాగపురి సత్తయ్య ఐదవ రోజు కార్యక్రమానికి వెళ్లి రాజా గౌడ్ కి మరియు వారి కుటుంబాని ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పర్వతగిరి మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముదురకోల నాగరాజు,గౌరవ అధ్యక్షులు కోల్లురినాగరాజు, ఉపాధ్యక్షులు షేక్ అజీమ్, కోశాధికారి నాగుల రాజు,సహాయ కార్యదర్శి మునిగే శ్రీకాంత్,సభ్యులు కరుణాకర్,అశోక్,మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పెద్దపీట

**-ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి, పరిశీలించిన మంత్రి కొండా సురేఖ**



**వరంగల్ ప్రతినిధి, నవంబర్11(తరంగాలు):** ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి,అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధుల సహకారంతో సాధ్యమైనంత త్వరలో వారి సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రత్యేక కార్యాచరణను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని అటవీ, పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.సోమవారం వరంగల్ ఓ సిటీలోని క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో మంత్రి సురేఖ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఉదయం క్యాంప్ ఆఫీసుకు చేరుకున్న మంత్రి ఒక్కొక్కరిగా ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు డివిజన్లకు చెందిన ప్రజలు, పార్టీ శ్రేణులు క్యాంప్ ఆఫీసు కార్యాలయానికి చేరుకుని తమ సమస్యలను మంత్రికి వివరించారు. అధికారులతో ఫోన్ లో మాట్లాడి చాలా వరకు సమస్యలను మంత్రి సురేఖ అక్కడిక్కడే పరిష్కరించారు.గతంలో అధికారులకు నివేదించి,పరిష్కారానికి నోచుకోని విజ్ఞప్తుల పై ఆరా తీసిన మంత్రి,సంబంధిత అధాకారులతో ఫోన్ లో మాట్లాడి వెంటనే ప్రజల విజ్ఞప్తులను పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు.గతంలో వచ్చిన దరఖాస్తులు,వాటిలో పరిష్కారానికి నోచుకున్నవి,పలు కారణాలతో పెండింగ్ లో వున్న దరఖాస్తుల పై మంత్రి సురేఖ ఆరా తీశారు.ఆయా శాఖల అధికారులతో మాట్లాడి ప్రాధాన్యత క్రమంలో దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు.మంత్రి సురేఖ ఓపిగ్గా తమ సమస్యలను విని పరిష్కారం చూపినందుకు గాను ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రజలే ప్రథమ ప్రాధాన్యమని,ప్రజల సంక్షేమమే పరమావధి అని మంత్రి సురేఖ పునరుద్ఘాటించారు.వరంగల్ తూర్పులోనూ, హైదరాబాద్ లోనూ ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో వుంటానని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

తరంగాలు Tharangalu Daily News Paper

## ఫౌండేషన్ తరపున అంత్యక్రియలకు కర్ర సహాయం

**రఘునాథపల్లి, నవంబర్,11 (తరంగాలు)**
రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామంలో కొయ్యడ అబ్బ సాయిలు అనారోగ్యంతో మరణించగా ఆయన అంత్యక్రియలకు శాగ ధనప్రకాష్ సుజన ఫౌండేషన్ తరపున కర్ర సహాయాన్ని అందించారు. వెల్ది గ్రామం కు చెందిన కొయ్యడ అబ్బ సాయిలు కుటుంబం పేదరికంలోఉన్నది అని గ్రామంలో అందరూ చందాలు వేసుకొని కార్యక్రమం నడిపిస్తున్నాము అని గ్రామంలోని పెద్దలు తెలియజేయడం జరిగింది. అబ్బసాయిలు గ్రామపంచాయతీకి 30 సంవత్సరాల నుండి సేవ చేసినారని తెలిసి శాగ ధనప్రకాష్ సుజన ఫౌండేషన్ తరపున అంత్యక్రియలకు కర్ర సహాయం చేయడం జరిగింది తమ ఫౌండేషన్ తరపున రఘునాథపల్లి మండలంలోని పలు గ్రామంలో నిరుపేద కుటుంబ సభ్యులు మరణించగా ఇప్పటివరకు 170వ అంత్యక్రియలకు కర్ర సహాయం చేసినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు శగ దేవరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ధనప్రకాష్ సుజన ఫౌండేషన్ సేవలకుగాను గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు...

## ఏనుమాముల సిఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
యువత చెడు మార్గంలో నడవద్దని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఏనుమాముల సిఐ రాఘవేందర్ రావ్ ఎస్సై శ్రీకాంత్ అన్నారు. 14 డివిజన్ ఏనుమాముల గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి తూర్పాటి సారయ్య. మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడప మహేష్. కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్.సోమవారం అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో వివిధ సంబంధించినవి గ్రామాల్లో జరగబోతున్నది రాతపూర్వక లెటర్లు రాసి ఇవ్వడం జరిగింది.స్పందించిన సీఐ ఎస్సై అన్ని గ్రామాల్లో మీరు సమయం ఇచ్చినప్పుడు ప్రజలకు అవగాహన కల్పించడానికి వస్తానని హామీ ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్లంబింగ్ సామాన్ల గోడౌన్ లో చోరీ చేసిన నిందితుల అరెస్ట్



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
తేదీ 16-10-24 న అర్ధరాత్రి 100 ఫీట్ రోడ్డు శ్రీ పుష్పరాజ్ కన్వెన్షన్ పక్కనగల శ్రీ వైష్ణవి ట్రేడర్స్ సానిటరీ షాపు నందు అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దొంగలు తాళం పగలగొట్టి లోనికి ప్రవేశించి సుమారు లక్ష యాభై వేల రూపాయల విలువగల ప్లంబింగ్ సామాన్లు నల్లాలు, శవర్ మొదలైన వాటిని దొంగలించుకుని వెళ్ళినారు శ్రీ వైష్ణవి ట్రేడర్స్ యజమాని ఎలుగం సతీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎనుమాముల పోలీస్ వారు సోమవారం రోజు ఇట్టి దొంగతనం చేసిన నేరస్తులైన పల్లంగొండ ఉపేందర్ తండ్రి రాజయ్య 32 సంవత్సరాలు కులం ఎరుకల వృత్తి ప్లంబర్ కాశిబుగ్గ నివాసి, కటకం ప్రణయ్ తండ్రి శ్రీను,ఇరవై సంవత్సరాలు కులం పద్మశాలి వృత్తి ఆటో డ్రైవర్ కాశిబుగ్గ నివాసి సోమవారం రోజు బాలాజీ నగర్ జంక్షన్ దగ్గర అరెస్టు చేసి రిమాండుకు తరలించడం అయినది.చోరీ సొత్తు నిందితుల వద్ద నుండి రికవరీ చేయనైనది ఈ కేసును చేదించడంలో ప్రతిభ కనబరిచిన పి శ్రీకాంత్ ఎస్ఐ క్రైమ్ కానిస్టేబుల్ విజయ్,సిబ్బందిని ఎనుమాముల సీఐ రాఘవేందర్ అభినందించారు.

## కోమల్ల పి హెచ్ సి డాక్టర్ గా ఇంజమం



**రఘునాథపల్లి, నవంబర్,11( తరంగాలు)**
రఘునాథపల్లి మండలం కోమల్ల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మెడికల్ ఆఫీసర్ గా డాక్టర్ ఇంజమం సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆదివారం ఇంటింటి సర్వే లో భాగంగా జనగామ జిల్లా కలెక్టర్ కోమల్ల గ్రామాన్ని సందర్శించడం జరిగింది. దీంతో కోమల్ల గ్రామ పి హెచ్ సికి మెడికల్ ఆఫీసర్ లేరని కలెక్టర్ దృష్టికి తీసుకపోగా సానుకూలంగా స్పందించి వెంటనే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఇంజమంని అలాట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ కి గ్రామస్తుల తరపున తాటికొండ వెంకటేష్ యాదవ్ జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల అజయ్ రఘునాథపల్లి మండల నాయకులు ఇందిరమ్మ కమిటీ మెంబర్లు గొల్లపల్లి కుమారస్వామి, తాళ్లపల్లి కోమలత, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ ని కలిసి శాలువాతో సన్మానించి గ్రామస్తులకు మంచి సేవలు అందించాలని కోరడం జరిగింది...

# కులగణన దేశవ్యాప్తంగా జరపాలి






**-ఎన్నికలలో విద్వేషపు ప్రసంగాలు చేస్తున్న వారిపై కేసులు పెట్టాలి**
**-సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్**

**జనగామ జిల్లా బ్యూరో, నవంబర్ 11(తరంగాలు):**
స్వాతంత్ర అనంతరం నుండి దేశంలో కుల గణన జరగక వెనుకబడిన కులాలు ఆర్థికంగా సామాజికంగా వెనుకబాటు గురవుతున్నారని,వారికి రాజ్యాంగ బద్ధంగా అందించే సంక్షేమ పథకాలు అందక పేదరికంలో పూరకపోతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్ అన్నారు. సోమవారం సిపిఎం జనగామ పట్టణ 20 వ మహాసభ కామాక్షి ఫంక్షన్ హాల్లో జరిగగా ఈ మహాసభ కు అధ్యక్ష వర్గంగా పట్టణ కమిటీ సభ్యులు పందిళ్ళ కళ్యాణి కల్యాణం లింగం బాల్నే వెంకట మల్లయ్య వ్యవహ రించారు.మహాసభకు ముందు మహాసభల ప్రారంభ సూచికగా పార్టీ పథకాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య ఆవిష్క రించారు.ఈ మహాసభకు ముఖ్య అతిథిగా అబ్బాస్ హాజరై మాట్లాడుతూ మహారాష్ట్ర జార?ంఢ్ రాష్ట్రాలలో జరుగుతున్న ఎన్నికలలో దేశ ప్రధాని మోడీ, హొూంమంత్రి అమిత్ షా, అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ బిస్మ శర్మలు అనేక ప్రసంగాలలో విద్వేషపు ప్రసంగాలు చేస్తూ ప్రజలను రెచ్చగొడుతున్నారని అన్నారు. దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి చేసిన అభివృద్ధిని చెప్పుకోవాలి తప్ప విద్వేషపు ప్రసంగాలు చేసి ప్రజలను రెచ్చగొట్టే ప్రసంగాలు మంచిది కాదన్నారు.అదేవిధంగా దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతుల ఆర్థిక సామాజిక స్థితిగతుల గురించి ప్రభుత్వం దగ్గర సరైన సమాచారంలేదన్నారు.బిజెపి ప్రభుత్వం పదేపదే కుల మతాలను రాజకీయాల కోసం వాడుకుంటున్నప్పటికీ వెనకబడిన కులాల అభివృద్ధి గురించి చిత్తశుద్ధి కనపరచడం లేదని అందుకే కులగరణ చేపట్టడానికి వెనకాడుతున్నదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వద్ద కొనుగోలు కేంద్రాలను పెంచకుండా ఉన్న కొనుగోలు కేంద్రాల్లో వారాల తరబడి ధాన్యాన్ని ఆరపోసి ఉన్న మాచర్ పేరుతో కొనుగోలు చేయకుండా ఇబ్బందులు పెడుతుందన్నారు.అలాగే రైస్ మిల్లుల వద్ద మూడు నుండి నాలుగు కిలోల ధాన్యాన్ని కటింగ్ చేసే పద్ధతిని మానుకోవాలని లేనిపక్షంలో సిపిఎం ఉద్యమాల నిర్వహిస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, సింగార రమేష్, బోట్ల శేఖర్, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి,సుంచు విజేందర్, పోత్కనూరి ఉపేందర్ ఎండి హజార్,బల్నే వెంకట మల్లయ్య, ఎండి దస్తగిర్, బోట్ల శ్రావణ్,మంగ వీరయ్య, పందిల్ల కళ్యాణి,పల్లేర్ల లలిత, పాము శ్రీకాంత్, బూడిద ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి యొక్క బిలాంగ్స్ కి డబ్బులు వసూలు

**-తక్షణమే సంబంధిత అధికారులు స్పందించాలి**
**-తెలంగాణ జిల్లాల ఫూలే యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి కుమార్**





**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
కాకతీయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ విభాగంలో ఎల్.ఎల్.బి ఎగ్జామ్ సెంటర్ లో ఫోన్,బ్యాగులు డిపాజిట్ చేయడానికి డబ్బులు వసూలు చేస్తూ సిబ్బంది అక్కడ ఆయమ్మలను థర్డ్ క్లాస్ అబ్బాయిలను పెట్టి కౌంటర్లు పెట్టి మరి డబ్బులు తీసుకొని విద్యార్థి యొక్క బిలాంగ్స్ కి డబ్బులు వసూలు చేస్తున్నారు దీని ద్వారా ఈ సమాజానికి,విద్యా వ్యవస్థకి మీరు ఏం నేర్పించదలచుకున్నారో చెప్పాల్సిన అవసరం ఉన్నది ఒక విద్యార్థి తన ఎగ్జామ్స్ సెంటర్ కి రావడానికి గూగుల్ మ్యాప్ ద్వారా లొకేషన్ కి రావడం జరుగుతుంది లేదా ఇంకా ఏదైనా సమస్యల గురించి తన మొబైల్ గానీ తను చదువుకునే పుస్తకాలు గానీ పట్టుకొని వస్తే వాటిని భద్రపరిచేందుకు ఎగ్జామ్స్ సెంటర్ వాళ్ళు ఏదన్నా సదుపాయాలు కలిగించాల్సిన అవసరం ఉంది కానీ ఇక్కడ వారు డబ్బులను తీసుకుంటూ టోకెన్ నెంబర్లను ఇస్తూ వారు వాటిని భద్రపరుస్తున్నారు.టోకెన్ నెంబర్లు ఇచ్చి భద్రపరిస్తే సరిపోతుంది కదా మరి వీళ్ళు డబ్బులు ఎందుకు వసూలు చేయాల్సి వస్తుంది,దీన్ని కాకతీయ యూనివర్సిటీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విభాగం వారు లేదా థర్డ్ క్లాస్ ఎంప్లాయి ,కాంట్రాక్ట్ ఎంప్లాయ్, లేదా అధ్యాపకులు ఎవరో ఒకరు ఈ డబ్బును వారి అవసరాలకు ఉపయోగించే అవకాశం ఉంది తక్షణమే కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్,రిజిస్ట్రార్ విద్యాశాఖ, కలెక్టర్ దీనిపైన స్పందించాల్సిన అవసరం ఉంది ఇలా ప్రతి సంవత్సరం ఏ సెంటర్లో పడ్డా కూడా ఇదే విధంగా జరుగుతుంది గతంలో ఎల్బీ కాలేజీలో, సికేఎం,కేడీసీ,ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో కూడా ఇదే విధంగా జరిగింది ఇలా లా ఎగ్జామ్స్ లోనే కాకుండా ఇంజనీరింగ్ డిగ్రీ ఎగ్జాంలో కూడా జరుగుతుందని విద్యార్థులు చెప్పడం జరిగింది కావున తక్షణమే సంబంధిత అధికారులు దీనిమీద స్పందించాల్సిన అవసరం ఉందని తెలంగాణ జిల్లాల ఫూలే యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు.

# కలెక్టర్ అమ్మ మాకు నువ్వే దిక్కు





**-పోలకమ్మ చెరువు పైన మునుగుతున్న భూమిని కాపాడాలి**

**పర్వతగిరి, నవంబర్ 11(తరంగాలు):**
పర్వతగి మండల కేంద్రం లో 100 ఎకరాల పట్టాభూమి పెద్ద చెరువు, పోలకమ్మచెరువు నీటి వల్ల ముంపునకు గురై పంటకు నోచుకోకుండా వృధాగా ఉంటున్నాయని, తమకు జీవనాధారమైన ఉన్న కొద్ది భూమి వరద నీటి వల్ల పనికిరాకుండా ఉందని పర్వతగిరి మండల కేంద్రం భూమి ముంపు బాధితులు సోమవారం వరంగల్ కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ లో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. మత్స్యకారులు చేపల వేట కోసం ఇష్టానుసారంగా తూముల ద్వారా నీటిని వదిలి అస్తవ్యస్తంగా ఉన్న పారకం కాలువ గుండా పోలకమ్మ చెరువు లోకి నీటిని వదిలి పంట పొలాలు మునగడానికి కారణం అవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పర్వతగిరి ఎస్సీ కాలనీ పక్కనే ఉన్న పురాతన బుంగను పునరుద్ధరించాలని, వరద నీరు ప్రవహించే కాలువను సీసీతో పునర్నిర్మించాలని కలెక్టర్ ను కోరినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగారపు రమేష్, చిన్నపెల్లి దేవేందర్, బొట్ల కనకరాజు, అర్షం యుగేందర్, సంకినేని పూలమ్మ, బొట్ల వెంకన్న, కాసర్ల ప్రభాకర్, బొట్ల రమేష్, చిర్ర సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం





### -పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

**తొర్రూరు, నవంబర్ 11(తరంగాలు):** రైతును రాజు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. సోమవారం తొర్రూరు మండలం కర్కల గ్రామంలో పీఏసిఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమాండ్ల యశశ్విని ఝాన్సీ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. ధాన్యం కొనుగోలుల్లో అవకతవకలు జరుగుతే కఠిన చర్యలు తీసుకుంటామని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని,దళారులను నమ్మి మోసపోదని తెలిపారు. వాతావరణంలో వస్తున్న మార్పుల దృష్ట్యా,అధికారులు త్వరగా ధాన్యా కొనుగోలను పూర్తి చేయాలని సూచించారు.రైతులకు ధాన్యాం కొనుగోలు కేంద్రంలో ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్, మండల అధ్యక్షులు,మండల ముఖ్య నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దర్గాలను దర్శించుకున్న తెలంగాణ ఉర్దూ జర్నలిస్టుల రాష్ట్ర అధ్యక్షులు ఎంఎ మాజిద్

### -స్వాగతం పలికిన ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ



**వరంగల్ ప్రతినిధి,నవంబర్11(తరంగాలు ):** వరంగల్ లో పేరుగాంచిన కాజీపేట దర్గా హజ్రత్ సయ్యద్ షా అఫ్జల్ బీయాబానీ,హజ్రత్ సయ్యద్ మాషుఖె రబ్బాని దర్గా లను తెలంగాణ రాష్ట్ర ఉర్దూ జర్నలిస్టుల అధ్యక్షుడు ఎంఎ మాజిద్,రాష్ట్ర కమిటీ సభ్యులు దర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎ. మజీద్ తోపాటు ఉపాధ్యక్షులు అజ్మత్ అలీషా,ఉప కార్యదర్శి ఫారూక్ అలి,ఉప కార్యదర్శి లైక్ ఉద్దీన్,ఉప కార్యదర్శి ఖలీల్ ఫర్హాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజద్ అలీ,కార్యవర్గ సభ్యులు వాజిద్ హుస్సేన్ ఉన్నారు.అదేవిధంగా కాజీపేట దర్గాకు వచ్చిన వారికి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సాజిద్ పాషా,కార్యదర్శి నయీం,కోశాధికారి మహమ్మద్ అమీర్,ఇస్మాయిల్ జాబీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. వరంగల్ దర్గా హజ్రత్ సయద్ మాషూఖె రభనీ పీఠాధిపతి సయ్యద్ ఉబెద్ బాబా,ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ జర్నలిస్టుల అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషా వారికి శాలువ కప్పి సత్కరించారు. అదేవిధంగా వరంగల్ జిల్లా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల కమిటీ సభ్యులు ఉమ్ర వెళుతున్న విషయం తెలవగా రాష్ట్ర అధ్యక్షులు ఎంఎ చేతుల మీదుగా రియాజుద్దీన్ కి మహ్మద్ అజాజ్ కి శాలువా కప్పి సన్మానించారు.సీనియర్ జర్నలిస్టు ఎస్ఎం సయీద్ అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలవగా తన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషా,కార్యదర్శి నయీం,కోశాధికారి మహమ్మద్ అమీర్, సలహాదారులు వహీద్ గుల్షన్,ఇస్మాల్ జాబి, ఉపాధ్యక్షులు అలీమ్ ధనిష్,మన్వర్,అక్రం,ఉప కార్యదర్శి ఎండి మాశుక్,రియాజొద్దిన్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ యాహీయ జబ్రీ,సయ్యద్ నిజాం,కార్యవర్గ సభ్యులు ఎండి జవీద్,ఎండి షాకిర్,మీర్జా ఫతే ఉల్లా బేగ్,యండీ రసూల్,మాజిద్ హుస్సేన్,ఎండి ఏజాస్, సిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట ఆర్సీ, నవంబర్11 (తరంగాలు):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు.సోమవారం దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన చెరికల కార్యక్రమంలో వెంకటాపురం గ్రామం నుండి పొగాకు శ్రీనివాస్ గౌడ్, ఆయిలాపురం హయగ్రీవ చారిలకు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం ద్వారా లబ్ధి పొందిన వారితో కలిసి దేశ ప్రధాని నరేంద్ర మోదీకి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు.రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ అధికారం రావడం కాయం అని ఆశాభావం వ్యక్తం చేశారు .మనమందరం కలిసి కట్టుగా పని చేసి రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను గెలిచి నర్సంపేట గడ్డ మీద భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేయాలలరు.కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని పథకాలను అందరూ వినియోగించుకోవాలని అదేవిధంగా భారతీయ జనతా పార్టీ ప్రవేశ పెట్టిన అన్ని పథకాల గురించి అందరికి అవగాహన వచ్చే విధంగా అందరు ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చెల్పురి రాజు, నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్, వెంకటాపురం గ్రామ 4వ వార్డు మెంబర్ పొగాకు విఘ్నేష్ గౌడ్, మండల సీనియర్ నాయకులు నుతనకంటి శ్రీను,ఏరుకొండ కరుణాకర్, చీకటి చిరంజీవి, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విఘ్నేష్ గౌడ్, పల్లకొండ శ్రీను, యువ మోర్చ మండల అధ్యక్షులు ఈర సందీప్, గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మగాని రమేష్, దుగ్గొండి మండల నాయకులు పొగాకు దేవేందర్, కక్కెర్ల శ్రీనివాస్, మూక్కల రాజు, పులిచేరు రమేష్, ఖాదరబోయిన చిరంజీవి, నీలం రాజు, తిమ్మాపురం శ్రీనివాస్, మరిపల్లె దూడన్న, లడే విశ్వనాథ్, బత్తుల నాగరాజు, మండల నాయకులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ కలెక్టర్ మీద జరిగిన దాడి హేయమైన చర్య

### -కలెక్టర్ మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం
### -టిజిటిఎ రాష్ట్ర నాయకులు ఇక్బాల్,బండి నాగేశ్వర్ రావు,కే విక్రమ్ కుమార్



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ ఐఏఎస్ ని కొంతమంది రైతుల పేరు మీద జరిపిన దాడికి,కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ యొక్క ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి మీద జరిగిన దాడిని టిజిటిఎ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని,దీనికి నిరసనగా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా మంగళవారం రోజున (12 .11. 2024) జిల్లా ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు అయ్యి నిరసన చేపడతారని అదే విధంగా దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్షలు విధించాలని జిల్లా అత్యున్నత అధికారి అయిన కలెక్టర్ మీద జరిగిన దాడి పట్ల ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన, బాధ్యత ప్రభుత్వం పై ఉందని, చట్టాన్ని తమ చేతిలో తీసుకొని అధికారుల మీద దాడులు చేయడం హేయమైన చర్యని దానికి టిజిటిఎ ల సంఘం తీవ్రంగా ఖండిస్తుందని రాష్ట్ర నాయకులు ముహమ్మద్ ఇక్బాల్,విక్రమ్ కుమార్,బండి నాగేశ్వర్ రావు లు తెలిపినారు.

# జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన.

### -మూడు చెక్కలపల్లి ఆశ్రమ హై స్కూల్ విద్యార్థినిలు




**నల్లబెల్లి,నవంబర్ 11 (తరంగాలు):** నల్లబెల్లి మండలంలోని మూడు చెక్కలపల్లి ఆశ్రమ హై స్కూల్ విద్యార్థినిలు బి నాగేశ్వరి. కే శృతి .బి రాజేశ్వరి .ఈనెల 5.6.7 తేదీలలో ఆదిలాబాద్ జిల్లా ఊట్కూర్ లో జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ కబడ్డీ క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం శ్రీనివాస్ వార్డెన్ జాటోత్ వీరమ్మ తెలిపారు.విద్యార్థినిలు జాతీయస్థాయిలో ఎంపిక కావడానికి కృషిచేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు బి దేవీలాల్ కు హెచ్ఎం శ్రీనివాస్ వార్డెన్ వీరమ్మ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# నాయకులను తయారు చేసే యూనివర్సిటీ టీడీపీ

### -పార్టీ పట్ల విధేయతను చాటుకుంటే అందలమే
### -అందుకు ఉదాహరణ టీటీడీ బోర్డు డైరెక్టర్ గా నర్సిరెడ్డి నియామకం
### -టీడీపీ వర్దన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ చాడ మరియ(సురేఖ)



**వర్ధన్నపేట ప్రతినిధి,నవంబర్11(తరంగాలు ):** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ రోజు నుండి నేటి వరకు ఎంతోమంది నాయకులను తయారు చేస్తుందని, టీడీపీ నాయకులను తయారు చేసే యూనివర్సిటీగా చెప్పుకోవడం గర్వంగా ఉందని టీడీపీ వర్దన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ చాడ మరియ (సురేఖ )అన్నారు.సుప్రసిద్ధ తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు డైరెక్టర్ గా పార్టీ సీనియర్ నాయకులు నన్నూరి నర్సిరెడ్డిని ఇటీవలే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించడంతో సోమవారం చాడ మరియ (సురేఖ ) హైదరాబాద్ లోని ఎన్టీఆర్ భవన్ లో నన్నూరి నర్సిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా చాడ మరియ (సురేఖ) మాట్లాడుతూ టీడీపీ లో క్రమశిక్షణతో పని చేసి పార్టీకి విధేయుడిగా ఉంటే ఏదో ఒక రోజు సముచిత స్థానం దక్కుతుందని ఇందుకు ఉదాహరణ నర్సిరెడ్డి నియామకమే అని అన్నారు.నర్సిరెడ్డి ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా తెలుగుదేశం పార్టీ ని వీడకుండా అధిష్టానం ఆదేశాలను పాటిస్తూ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లారని అన్నారు. పార్టీలో ఎన్నో పదవులు అనుభవించి ముఖ్యమంత్రులు,మంత్రులు,ఎమ్మెల్యేలు వివిధ హోదాల్లో పని చేసిన నేతలు నేడు పార్టీని వీడి ఎన్నో ఆరోపణలు చేస్తున్నారని వారికి రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని,స్వార్ధ నాయకులకు ఎప్పుడు సమాజంలో స్థానం

# మల్లారెడ్డి ఆసుపత్రి యాజమాన్యంపై కేసు నమోదు చేయాలి

**-మేడ్చల్ జోన్ డీసీపీకి ఫిర్యాదు చేసిన టీయూడబ్ల్యూజే నేతలు**

**-మల్లారెడ్డి వార్తలు భహిష్కరిద్దాం**

**-టీయూడబ్ల్యూజే (ఐ జె యు) మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీద బాలరాజు**



**కుత్బుల్లాపూర్ తరంగాలు**

జర్నలిస్టులపై దాడులకు తెగబడిన మల్లారెడ్డి ఆసుపత్రి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(ఐజెయు) మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు తెలిపారు. గత శనివారం మల్లారెడ్డి ఆసుపత్రిలో మృతుల బంధువులు చేపట్టిన ఆందోళన కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధులపై ఆస్పత్రి వర్గాలు బౌన్సర్లతో దాడులు చేయించారు. ఈ మేరకు సోమవారం పేట్ బషీరాబాద్ లోని మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి ని కలిసి యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ వైద్యులు ఉండాల్సిన అస్పత్రి లో బౌన్సర్లకు ఏం పని అని ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా ఆస్పత్రి ఆవరణలో బౌన్సర్లను నియమించి రోగులను, బంధువులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లారెడ్డి తన పలుకుబడిన ఉపయోగించి విద్య, వైద్య రంగంలో అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మీడియా జోలికొస్తే మల్లారెడ్డిని వదిలిపెట్టే సమస్య లేదని హెచ్చరించారు. తాను ఏం చేసినా చెల్లుతుందని భావిస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులను ఏకం చేసి ఆందోళన చేపడతామన్నారు. మల్లారెడ్డికి సంబంధించిన రాజకీయ, విద్య, ఆస్పత్రి లకు సంబంధించిన వార్తలను బైకట్ చేయాలని మేడ్చల్ జిల్లా జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డిసిపి కోటిరెడ్డి మాట్లాడుతూ సమగ్ర విచారణ జరిపించి యాజమాన్యంపై కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా వైద్య అధికారులను ఆస్పత్రిలో బౌన్సర్ల విషయమై వివరణ తీసుకొని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దయాకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, శివాజీ, జనార్దన్ రెడ్డి, కృష్ణారెడ్డి, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్, కార్యదర్శి సాయిబాబా, కోశాధికారి శేషారెడ్డి, నాయకులు రాజేందర్, కల్కి మూర్తి, శర్మ, శ్రీధర్, రాజు, ప్రవీణ్, సంతోష్, మాధవ రెడ్డి, బాధిత జర్నలిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.

## కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ గా నల్ల ఆండాలు



**జనగామ జిల్లా బ్యూరో,నవంబర్ 11(తరంగాలు ):**

జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డిల ఆదేశానుసారం కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నల్ల ఆండాలు శ్రీరాములు నియమితులయారు.అందులో భాగంగానే ఈ నెల 13 వ తేదీన ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని కొడకండ్ల మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో నిర్వహించనున్నారు.నల్ల ఆండాలు గతంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ జెడ్పీటీసీగా పనిచేశారు.ప్రస్తుతం ఆమె భర్త నల్ల శ్రీరాములు దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ప్రస్తుతం పని చేస్తున్నారు.

## పోట్టపింజర ముత్తమ్మ భౌతిక దేహానికి నివాళులర్పించిన

**-రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్....**




**పాలేరు ఆర్సీ,నవంబర్ 11(తరంగాలు):**

పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో మృతి చెందిన పాలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు పోట్టపింజర హుస్సేనయ్య సతీమణి పోట్టపింజర ముత్తమ్మ ఆకాల మరణం పట్ల రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సంతాపం తెలియజేశారు.వారి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**రఘునాథపల్లి,నవంబర్,11(తరంగాలు)**

ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ,ఎమ్మెల్యే శ్రీహరి ముఖ్య అతిది గా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలానికి సంబంధించిన 24 మంది లబ్ధిదారులకు 24 లక్షల రెండువేల 784 రూపాయల విలువగల చెక్కులను, అలాగే సీఎం రిలీఫ్ ఫండ్ 17 మంది లబ్ధిదారులకు చెక్కులను అందచేశారు.అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు. రాష్ట్రంలో ఇంటింటా కులగణన సర్వే నిర్వహిస్తున్నారు.ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని స్పష్టం చేశారు. రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నా పేద ప్రజల సంక్షేమానికి ఆటంకం కలగవద్దనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. కార్యక్రమంలో జనగామ ఆర్డీవో K గోపి రామ్ మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్రెడ్డి, తహసీల్దార్ ఎండి. మోహిన్, ఎంపీడీవో శ్రీనివాస్ , డీటీ శంకర్ RI, శరత్ చంద్ర , ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మారజోడు రాంబాబు, కోళ్ల రవి గౌడ్ నామాల బుచ్చయ్య, దేవేందర్రెడ్డి, లోనె శ్రవణ్ కుమార్, వివిధ గ్రామాల నాయకులు లబ్దిదారులు పాల్గొన్నారు...

# మహనీయుల జీవితాలు చిరస్మరణీయం





**-మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**-విద్యా వ్యవస్థను బలోపేతం చేసి,మత సామ్రస్యత కోసం పోరాడిన జాతి గర్వించదగ్గ గొప్ప నాయకుడు మౌలానా అబుల్ కలాం**

**-పాలకుర్తి ఎమ్మెల్యే హనుమాండ్ల యశశ్విని ఝాన్సీ రెడ్డి**

**తొర్రూర్,నవంబర్ 11(తరంగాలు):**

దేశభవిష్యత్తు కోసం,త్యాగాలు చేసిన మహనీయుల జీవితాలు చిరస్మరణీయమని పాలకుర్తి శాసనసభ్యురాలు హనుమాండ్ల యశశ్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. సోమవారం తొర్రూర్ పట్టణంలోని తెలంగాణ మైనారిటీ సాంఘిక సంక్షేమ పాఠశాలలో,



స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ కేంద్రమంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136 వ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసనసభ్యురాలు హనుమాండ్ల యశశ్విని ఝాన్సీ రెడ్డి పాల్గొని,మహనీయునికి ఘనంగా పుష్పాంజలి ఘటంచి, జాతీయ విద్య,మైనారిటీల సంక్షేమ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్రం కోసం,దేశ భవిష్యత్తు కోసవిద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి, భావితరాలకు మార్గదర్శకుడిగా,ప్రపంచ దేశాలకు భారతదేశం దీటుగా ఉండేలా 60ఏళ్ల క్రితమే విద్యారంగాన్ని పటిష్టం చేసిన గొప్ప విజినరీ పర్సన్, జాతి గర్వించదగ్గ గొప్ప నాయకుడు మౌలానా అబుల్ కలాం అని ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి అన్నారు,మత సామరస్యం కోసం దేశంలో గొప్ప వియుత్నమైన రీతిలో పోరాటం చేసిన మహనీయుడు అని,మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని,మైనార్టీల ఆర్థిక ప్రమాణాలు పెంచడం లక్ష్యంగా ప్రభుత్వం భవిష్యత్తులో అనేక సంక్షేమాలను అమలు చేయబోతుందని, మహనీయుల ఆశయాలు కొనసాగిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పాఠశాల సిబ్బంది, విద్యాశాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ధాన్యం కొనుగోళ్లలో భరోసా..

**-మిర్యాలగూడలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ చొరవ**

**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 11(తరంగాలు)**



మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరిపేందుకు ఎస్పీ శరత్ చంద్ర పవార్ పటిష్టమైన చర్యలు చేపట్టారు. దాదాపు 110 రైస్ మిల్లుల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు రక్షణ కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర మాట్లాడుతూ, రైతులకు అవకతవకలు లేకుండా, ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా కృషి చేస్తామని స్పష్టం చేశారు. కొనుగోలు ప్రక్రియలో మోసాలకు పాల్పడడం లేదా రైతులను ఇబ్బందులకు గురిచేయాలనుకునే వారికి చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోకూడదని, వారి ధాన్యానికి తగిన విలువ రాబట్టుకునేందుకు పోలీసు సాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ



**జఫర్గడ్,నవంబర్ 11(తరంగాలు):**

మండలం లోని కూనూరు పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను పూర్వ విద్యార్థి ముచ్చ భాస్కర్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం విద్యార్థులు అధిక సంఖ్యలో 10 జిపిఏ సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధ్గానోపాధ్యాయులు ఎండి. పర్వాజ్, ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.